# జీరో కోవిడ్ పాలసీని వ్యతిరేకిస్తున్న చైనీస్

డిసెంబర్ 2019లో చైనా దేశపు వూహాన్ నగరంలో ప్రారంభమైన కరోనా వైరస్ కల్లోలంలో ప్రపంచవ్యాప్తంగా కోట్ల మానవాళి అతలాకుతలం కావడం, ఆసుపత్రులు రోగులతో కిక్కిరిసి పోవడం, ఆసుపత్రి పడకలు/ఆక్సీజన్ దొరక్క ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఊపిరి పీల్చడం, లక్షల ప్రాణాలు గాల్లో కలవడం లాంటి అసాధారణ, భయానక అనుభవాలను ప్రపంచ దేశాలు ఇంకా మరిచిపోలేదు. గత మూడేళ్లలో ప్రపంచ దేశాలు లాక్‌డౌన్లు, క్వారంటైన్లు, భౌతిక దూరాలు, వర్క్ ఫ్రమ్ హోమ్‌లను దాటుకుంటూ వస్తూ నేడు కరోనా భయ మేఘాలు తొలిగి సాధారణ జనజీవనం మొదలైంది. ప్రపంచ దేశాలు కరోనా విపత్తు నుంచి తేరుకొని ప్రగతి పథంలో నడుస్తున్న వేళ నేడు చైనాలో కరోనా వ్యాప్తికి వ్యతిరేకంగా ప్రభుత్వం విధించిన కఠిన నిబంధనల్లో భాగంగా నెలల కొద్ది కరోనా లాక్‌డౌన్‌లను ప్రకటించడం, బలవంతంగా కోవిడ్ పరీక్ష చేయడం, క్వారంటైన్లు అమలు చేయడంతో చైనీయుల జనజీవనం అస్తవ్యస్తం కావడంతో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా చైనా వీధుల్లో అతి తీవ్ర ఆగ్రహజ్వాలలు ఎగిసి పడుతున్నాయి. గత ఆదివారం ఒక్క రోజున చైనాలో 39,506 కరోనా కేసులు బయట పడడం జరిగింది. కమ్యునిస్ట్ పార్టీ ఆఫ్ చైనా ప్రభుత్వం బలవంతంగా ప్రవేశ పెట్టిన "జీరో – కోవిడ్ పాలసీ"లో భాగంగా లాక్‌డౌన్ విధించడంతో వేల కొద్ది చౌనీయులు పలు నగర వీధుల్లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేయడం అధ్యక్షుడు జింగ్‌పింగ్‌కు పెద్ద సవాలుగా నిలుస్తున్నది. 1989 తరువాత ఇంత పెద్ద ఎత్తున చైనా ప్రజలు వీధుల్లో ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ నిరసనలు తెలపడం ఇప్పుడు మాత్రమే చూస్తున్నాం. చైనా ప్రభుత్వం కరోనా తొలి అల కట్టడికి లాక్‌డౌన్లు, కరోనా పరీక్షలు, కరోనా రోగులను క్వారంటైన్లు లాంటివి విధిస్తూ సమర్థవంతంగా ఎదుర్కొన్న విషయం మనకు తెలుసు.

చైనా నగరాల్లో నెలలుగా లాక్‌డౌన్లు:

నేడు కరోనా కొత్త వేరియంట్లు బయట పడడంతో ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించడం జరుగుతోంది. మార్చి 2022లో షాంగై నగరంలో రెండు మాసాలకు పైగా లాక్‌డౌన్ విధించడంతో ఆహార ధాన్యాలు, ఔషధాల కొరత ఏర్పడడంతో ప్రజలు వీధుల్లోకి చేరి నిరసన గళం వినిపించడం చూసాం. ఉరుమ్కి నగరంలో 100 రోజులకు పైగా విధించిన లాక్‌డౌన్‌కు వ్యతిరేకంగా రగిలిన నిరసన ప్రదర్శనలో 10 మంది మరణించడం, అనేకులు గాయపడడం నిరసన దుస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. " రాజకీయ స్వేచ్ఛ/వాక్ స్వతంత్రం/ మానవ హక్కుల రక్షణలు కావాలి, బలవంతపు కోవిడ్ టీకాలు/లాక్‌డౌన్లు వద్దు" అంటూ నినాదాలు చేస్తూ లాక్‌డౌన్‌కు వ్యతిరేకంగా బీజింగ్, షాంగై, చెన్డూ, వూహాన్, గ్వాంజోవ్ లాంటి 15కు పైగా పెద్ద నగరాల వీధుల్లో తెల్ల కాగితాలు చేత పట్టుకొని ప్రదర్శనలు నిర్వహించడం, బారికేడ్లను తొలగించుకుంటూ వేలాది యువత ముందుకు రావడంతో ప్రభుత్వం ఇరకాటంలో పడినట్లుగా తెలుస్తున్నది. లాక్‌డౌన్ వ్యతిరేక నిరసనల మంటలు విశ్వవిద్యాలయ ప్రాంగణాలకు సహితం పాకడంతో పరిస్థితులు చేయి దాటినట్లుగా కనిపిస్తున్నది. చైనాలో ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రజా గళం పెకలించడం చాలా అరుదు. చైనా ప్రభుత్వాలు అనాదిగా ప్రజల గొంతులను బలవంతంగా మూయడంలో సఫలం అవుతూనే వస్తున్నారు. షాంగై నగరంలో నిరసనకారులపై పోలీసుల లాఠీలు నాట్యమాడడం, భౌతిక దాడులు చేయడమే కాకుండా 100కు పైగా నిరసనకారులను నిర్బంధించడం జరిగింది. చైనాలో జరుగుతున్న ప్రజా నిరసనలకు సంఘీభావం తెలుపుతూ యూకె, కెనడా, ఆస్ట్రేలియా, యూయస్, మలేసియా లాంటి దేశాల్లో కూడా ప్రదర్శనలు జరుగుతున్నాయి.

ప్రాణాపాయ స్థితిలో చైనా వయోవృద్ధులు:

"జీరో–కోవిడ్ వ్యూహం"తో మరణాలను, వ్యాధి వ్యాప్తిని కట్టడి చేయడానికి ప్రభుత్వం వ్యూహం చేపట్టి లాక్‌డౌన్ పాలసీని సమర్థించుకుంటున్నది. ఇప్పటి వరకు చైనా ప్రజలకు, ముఖ్యంగా అధిక శాతం వయోవృద్ధులకు మూడు డోసుల టీకాలు ఇంకా అందనే లేదు. లాక్‌డౌన్లకు ప్రత్యామ్నాయంగా అందరికీ మూడు డోసుల టీకాలను వెంటనే ఇవ్వాలను ప్రజలు కోరుతున్నారు. నేటికి 60 ఏండ్లు పైబడిన 25 కోట్ల వృద్ధుల్లో 68 శాతం వరకు మాత్రమే పూర్తి టీకా డోసులు అందాయి. 80 ఏండ్లు దాటిన చైనా వయోవృద్ధుల్లో 40 శాతం మాత్రమే మూడవ డోసు టీకాలు తీసుకున్నట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. కరోనా కేసులు బయట పడుతున్న వేళ లాక్‌డౌన్ విధించని ఎడల చౌనాలోని వృద్ధుల ప్రాణాలు ప్రమాదంలో పడి ప్రజారోగ్య సంక్షోభం ఏర్పడవచ్చని ప్రభుత్వం అంచనా వేస్తున్నది.

కోవిడ్–19 టీకాలను ఉద్యమంగా చేపడుతూనే క్రమంగా కరోనా కఠిన నిబంధనలను దశల వారీగా సడలించడం ఉత్తమ మార్గమని నిపుణులు తెలుపుతున్నారు. ఫైజర్, బయోయన్‌టెక్, మాడెర్నా లాంటి కరోనా టీకాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోకుండా, తాము తయారు చేస్తున్న టీకా ఉత్పత్తుల మీదనే ఆధారపడి వ్యాక్సినేషన్ మందకోడిగా జరగడంతో కోట్ల మందికి మూడు డోసుల టీకాలు ఇప్పటి వరకు అందక ప్రాణాపాయ స్థితులు అనుభవిస్తున్నారు. అంతే కాకుండా చైనా తయారు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంచిన తమ స్వదేశీ కరోనా టీకా ప్రభావం తక్కువగా ఉండడంతో చైనా ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నది. నేడు చైనా విదేశాల నుంచి పెద్ద ఎత్తున టీకాలను దిగుమతి చేసుకుంటూ అందరికీ మూడు డోసుల టీకాలను వేయడం, లాక్‌డౌన్లను క్రమంగా సడలించడంలో ప్రభుత్వం సఫలం కావాలని కోరుతున్నారు.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# షర్మిలకు బీజేపీ సపోర్ట్.. నిజమేనా?

హైదరాబాద్ డిసెంబర్ 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తాజాగా తెలంగాణలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్య క్షురాలు.. సీఎం జగన్ సోదరి షర్మిలకు పెద్దగా రాజకీయ వర్గాల నుంచి మద్దతు లభించలేదు. అదేసమ యంలో మహిళల నుంచి కూడా ఎలాంటి సెంటిమెంటు స్టేట్మెంట్లు రాలేదు. మరీ ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గం నుంచి తనకు మద్దతు దక్కుతుందని ఇప్పటి వరకు వారు సైలెంట్ గా ఉన్నప్పటికీ ఈ వివాదంతో అయినా బయటకు వచ్చి తనకు సపోర్టు ఇస్తారని షర్మిల ఊహించారు.కానీ చిత్రంగా రెడ్డి వర్గం కానీ గతంలో వైఎస్ అనుచరులుగా ఉన్నవారు కానీ ఎవరూ స్పందించలేదు. షర్మిల ఇష్యూ అనండి.. ఎపిసోడ్ అనండి.. అనూహ్యంగా టీకప్పులో తుఫాను మాదిరిగా చల్లారిపోయింది. ఒకటి రెండు మీడియా సంస్థలు మినహా అది కూడా తమకు రేటింగ్ వస్తుందని భావించినవి మాత్రం కొద్ది సేపు హడావుడి చేశాయి. మిగిలిన టైమంతా వదిలేశాయి. ఇలా.. షర్మిల అనుకున్న మైలేజీ అయితే రాలేదని స్పష్టంగా తెలిసిపోయింది.అయితే ఇంతలోనే బీజేపీ నేతలు అనూహ్యంగా ఈ విషయంపై రియాక్ట్ కావడం గమనార్హం. కేంద్ర మంత్రి సికింద్రాబాద్ ఎంపీ గంగాపురం కిషన్రెడ్డి అయ్యో.. అంటూ రియాక్ట్ అయ్యారు. షర్మిల మహిళ అని కూడా చూడకుండా టోయింగ్ వాహనంతో ఇలా ఆమె కారును నడిరోడ్డుపై తీసుకువెళ్తారా? ఇదేనా పాలన అంటూ ప్రశ్నించారు. ఇందులో కూడా బీజేపీ లబ్ధిని ఆయన చూసుకున్నా.. ప్రత్యక్షంగా షర్మిలను మాత్రం వెనుకేసుకువచ్చారు.అయితే కిషన్ రెడ్డి చేసిన ఈ ప్రయత్నం.. షర్మిలకు మైలేజీ ఇవ్వకపోగా.. మరింతగా డ్యామేజీ చేశాయనే వాదన మాత్రం వినిపిస్తోంది. ఎలాగంటే.. బీజేపీ కనుసన్నల్లోనే ఆమె పార్టీ పెట్టారని అసలు తెలంగాణతో సంబంధం లేని వ్యక్తి పార్టీ పెట్టడం వెనుక కేంద్ర బీజేపీ నేతల అడుగుజాడలు ఉన్నాయని ఒక ప్రచారం ఉంది. దీనిపై అనేక చర్చలు కూడా జరుగుతున్నాయి.ఇలాంటి సమయంలో కిషన్ రెడ్డి జోక్యం చేసుకుని షర్మిలకు మద్దతుగా మాట్లాడడాన్ని.. బట్టి.. ఈ విషయం నిజమేనని అంటున్నారు పరిశీలకులు. నిజానికి వైఎస్ పెంచిన నాయకులు కాంగ్రెస్లో ఉన్నా.. ఏ ఒక్కరూ మాట్లాడలేదు.అలాంటి తమకు సంబంధం లేని ఒక పార్టీపై కిషన్ అంత సానుభూతి చూపించారంటే.. బీజేపీ వదిలిన బాణం గురితప్పిందనే ఆవేదనే అయి ఉంటుందని అంటున్నారు పరిశీలకులు. మొత్తానికి వీరిమధ్య బంధం బయట పడిందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## మూడున్నరేళ్ల వైసీపీ పాలన లో భ్రష్టుపట్టిన విద్యారంగం

### –టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.

అమరావతి డిసెంబర్ 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మూడున్నరేళ్ల వైసీపీ పాలన లో విద్యారంగాన్ని భ్రష్టుపట్టించి విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేశారని ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. ట్విట్టర్ వేదికగా ఆయన జగన్ ప్రభుత్వంపై మండిపడ్డారు. "విద్యా దీవెన కాదు జగన్ రెడ్డి విద్యార్థులకు దగా దీవెన. టీడీపీ ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు అందిస్తే జగన్ ప్రభుత్వం 11 లక్షల మందికి అందించి 5 లక్షల మంది విద్యార్థులకు విద్యా దీవెన కోత విధించింది. మోసకారి సంక్షేమం పేరుతో గోరంత ఇచ్చి కొండంత ప్రచారం. 2021–22లో 4వ క్వార్టర్ నగదు విడుదల చేయకపోవడంతో యాజమాన్యం విద్యార్థులను పరీక్షలు రాయనివ్వడం లేదు. ఒక్క విద్యా దీవెనకే ఏడాదికి రూ.20 కోట్లు చొప్పున 5 ఏళ్లకు రూ.100 కోట్లు ఒక్క సాక్షి పేపర్‌కే ప్రజాధనాన్ని దోచిపెడుతున్నారు. పీజీ విద్యార్థులకు విద్యాదీవెన నిలిపివేసి బడుగు బలహీన వర్గాలకు ఉన్నత చదువులు దూరం చేశారు. టీడీపీ అమలు చేసిన విదేశీ విద్య, పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, ఎన్టీఆర్ విద్యోన్నతి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి పథకాలు రద్దు చేసి విద్యార్థులకు ద్రోహం." చేశారంటూ జగన్ సర్కార్‌పై అచ్చెన్నాయుడు మండిపడ్డారు.




# జి20 అధ్యక్ష బాధ్యతల నిర్వహణను భారతదేశం ఈ రోజు మొదలుపెడుతున్నది - శ్రీ నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 1: జి20 కి ఇప్పటి వరకు అధ్యక్ష బాధ్యతల ను నిర్వహించిన 17 సభ్యత్వ దేశాలు సార్థకమైన ఫలితాల ను అందించాయి. ఆ ఫలితాల లో స్థూల ఆర్థిక స్థిరత్వాని కి పూచీ పడడం, అంతర్జాతీయ పన్నుల విధానాన్ని సక్రమం గా వ్యవస్థీకరించడం, దేశాల కు రుణ భారాన్ని తగ్గించడం వంటి ఫలితాలు సహా మరెన్నో మహత్వపూర్ణమైనటువంటి పరిణామాలు కూడా భాగం అయ్యాయి. ఈ కార్యసాధన ల తాలూకు లాభాల ను మనం అందుకొన్నాం; అంతేకాదు, ఇక్కడి నుండి మరింత ముందుకు కూడా మనం సాగిపోతాం.

ఏమైనా, భారతదేశం తనకు అప్పగించినటువంటి ఈ యొక్క ముఖ్యమైన పదవి ని స్వీకరిస్తున్న తరుణం లో, నన్ను నేను ఒక ప్రశ్న వేసుకొంటున్నాను. ఆ ప్రశ్న ఏమిటి అంటే అది జి20 ఇంకా ముందుకు పోగలుగుతుందా? అనేదే. యావత్తు మానవాళి కి ప్రయోజనం అందేటట్టు గా, మనస్తత్వం లో మౌలికం గా పరివర్తన ను తీసుకువచ్చే ఒక ఉత్ప్రేరకం వలె మనం పనిచేయగలుగుతామా? మనం దీనిని సాధించగలం అని నేను నమ్ముతాను.

మనం ఎటువంటి పరిస్థితుల లో ఉన్నామో అనే దానిని బట్టే మన మనస్తత్వాలు రూపు దాల్చుతాయి. చరిత్ర పర్యంతం, మానవ జాతి లోటుపాటు ల మధ్యన జీవిస్తూ వచ్చింది అని చెప్పాలి. పరిమితం గా ఉన్నటువంటి వనరుల కోసం మనం ఒకరి తో మరొకరం పోట్లాడుకొంటూ వచ్చాం. దీనికి కారణం, మన అస్తిత్వం అనేది ఆయా వనరుల ను ఇతరుల కు దక్కకుండా చూడడం పైన ఆధారపడి ఉండడమే. ఎదుర్కోవడం మరియు పోటీ పడడం అనేవి ఆదర్శాలు గా అయిపోయాయి. ఈ ప్రతిఘటన , స్పర్ధ లు అనేవి విభిన్న భావాల కు, సిద్ధాంతాల కు మరియు గుర్తింపుల కు మధ్య తలెత్తాయి.

దురదృష్ట వశాత్తు, మనం ఇప్పటికీ కూడా అదే తరహా శూన్య సారాంశ మనస్తత్వం యొక్క వల లో చిక్కుకుపోయి ఉన్నాం. ఒక ప్రదేశం గురించో, లేదా వనరుల గురించో దేశాలు జగడానికి దిగినప్పుడు ఈ అంశం మన కళ్ల కు కనిపిస్తుంది. నిత్యవసర వస్తువుల సరఫరాల ను ఆయుధాల వలె ఉపయోగించుకొంటున్నప్పుడు దీనిని మనం గమనించగలుగుతున్నాం. టీకామందు ల అలభ్యత తో వందల కోట్ల కొద్దీ ప్రజలు అల్లాడుతూ ఉంటే కొన్ని వర్గాలు ఆ వేక్సీన్ లను దాచిపెట్టుకొనే పోకడ ను పోతున్నప్పుడు దీనిని మనం గ్రహించగలుగుతాం.

ఎదురు తిరగడం, ఇంకా దురాశ అనేవి మానవ స్వభావం లో భాగాలే అంటూ కొంత మంది ఓ వాదన ను లేవదీస్తే లేవదీయవచ్చును. ఈ వాదన ను నేను ఒప్పుకోను. మనుషులు స్వత:సిద్ధం గా స్వార్థపరులు అయి ఉంటే మరి మన అందరిలోనూ మౌలికం గా ఉన్న ఏకత్వాన్ని గురించి అనేక ఆధ్యాత్మిక సంప్రదాయాలు అనాది గా ఘోషిస్తూ వచ్చాయి కదా, ఆ విజ్ఞప్తి ని ఏ విధం గా అర్థం చేసుకోవాలి?

అటువంటి ఒక సంప్రదాయమే ప్రాణులు అన్నిటి ని, చివర కు ప్రాణం లేని వాటి ని కూడాను, అయిదు తత్త్వాల తో ఏర్పడినవి గా చూడడం జరుగుతున్నది. ఈ సంప్రదాయం భారతదేశం లో ప్రజాదరణ కు పాత్రం అయింది. ఆ పంచ తత్వాలు ఏవేవి అంటే అవి నేల, నీరు, నిప్పు, గాలి మరియు ఆకాశం అనేవే. ఈ మూలకాల మధ్యన గల సామంజస్యం మన లోపల మరియు మన అందరి మధ్య సైతం నెలకొనడం జరిగిందా అంటే అప్పుడు అది మన భౌతిక, సామాజిక మరియు పర్యావరణ శ్రేయాని కి ఎంతో ముఖ్యమైంది గా అవుతుంది.

ఈ ఏకత్వం తాలూకు సార్వత్రిక భావన ను ప్రోత్సహించడం కోసం భారతదేశం జి20 అధ్యక్ష స్థానం లో ఉంటూ పాటు పడనుంది. ఈ కారణం గానే, 'ఒకే పృథ్వీ, ఒకే కుటుంబం, ఒక భవిష్యత్తు' అనేది మన ఇతివృత్తం గా ఉన్నది.

ఇది కేవలం ఒక నినాదం కాదు. ఇది మానవీయ పరిస్థితుల లో ఇటీవల వచ్చిన మార్పుల ను లెక్క లోకి తీసుకొంటుంది. ఆ స్థితిగతుల గుణాల ను గ్రహించడం లో మనమంతా ఉమ్మడి గా విఫలం అయ్యాం.

ప్రస్తుతం, ప్రపంచం లో ప్రజలందరి కనీస అవసరాల ను తీర్చడానికి చాలినంత ఉత్పాదనల ను తయారు చేసుకోగలిగేందుకు తగిన సాధనాలు మన దగ్గర ఉన్నాయి.

ప్రస్తుతం, మనం మన మనుగడ కోసం పోరాటానికి దిగవలసిన అగత్యం ఏమీ లేదు. నేటి మన యుగాని కి యుద్ధోన్ముఖ యుగం గా మారవలసిన పని లేదు. అలా అసలు జరగనే కూడదు.

ప్రస్తుతం, మనం ఎదుర్కొంటున్న జలవాయు పరివర్తన, ఉగ్రవాదం మరియు మహమ్మారులు అనే అతి పెద్దవి అయినటువంటి సవాళ్ళ కు పరిష్కారాల ను మన లో ఒకరితో మరొకరం పోరాడుకొంటుండడం ద్వారా గా కాకుండా కలిసికట్టుగా కృషి చేయడం ద్వారానే పరిష్కరించుకో గలుగుతాం.

సమస్త మానవాళి ఎదుర్కొనే సవాళ్ళ కు పరిష్కారాల ను అందించ గలిగే సాధనాల ను కూడా ఇప్పుడు ఉన్నటువంటి సాంకేతిక విజ్ఞానం మనకు ప్రసాదిస్తుండడం అనేది మనం చేసుకొన్న అదృష్టం. మనం ప్రస్తుతం నివసిస్తున్న విశాల వర్చువల్ జగతి డిజిటల్ టెక్నాలజీ ల వ్యాప్తి ఎంతటి అపారమైందో చాటిచెబుతోంది.

ప్రపంచ దేశాల జనాభా లో ఆరింట ఒక వంతు ప్రజల కు ఆశ్రయాన్ని ఇస్తున్నటువంటి, మరి తన లో అనేకమైన భాషల ను, మతాల ను, ఆచారాల ను మరియు విశ్వాసాల ను ఇముడ్చుకొన్నటువంటి భారతదేశం ఈ విశాలమైన ప్రపంచం తాలూకు లఘు రూపం గా ఉన్నది అనవచ్చును.

సామూహిక నిర్ణయాల ను తీసుకొనేటటువంటి అతి ప్రాచీన సంప్రదాయాల కు నిలయం అయిన భారతదేశం ప్రపంచం లో ప్రజాస్వామ్యానికి మూలభూతమైన డిఎన్ఎ కు తన వంతు తోడ్పాటు ను అందిస్తున్నది. ప్రజాస్వామ్యాని కి జనని గా ఉన్న భారతదేశం లో జాతీయ ఏకాభిప్రాయం ఏ ఆజ్ఞ ద్వారా నో రూపొందినదది కాదు, లక్షల కొద్దీ స్వతంత్ర కంఠాలు ఒకే స్వరం లో ఆలాపించే శ్రావ్యమైన సంగీత బాణి గా దానిని అభివర్ధించవచ్చును.

ప్రస్తుతం, భారతదేశం అత్యంత వేగం గా వృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ గా ఉంది. మేం ఆచరిస్తున్న పౌర ప్రధాన పాలన నమూనా అనేది ఇటు మా ప్రతిభాశాలి యువత లో సృజనాత్మక ప్రతిభ ను పెంచి పోషిస్తూనే, అటు అత్యంత నిరాదరణ కు లోనైన మా పౌరుల ను గురించి శ్రద్ధ ను తీసుకొనేటటువంటిది గా కూడా ను ఉంది.

మేం దేశ అభివృద్ధి ప్రక్రియ ను పై స్థాయి నుండి కింది స్థాయి కి ప్రసరించేటటువంటి పాలన సంబంధి ప్రక్రియ కు భిన్నం గా పౌరులే నాయకత్వ స్థానం లో నిలచే 'ప్రజా ఆందోళన' గా తీర్చిదిద్దే ప్రయత్నాన్ని చేశాం.

మేం అందరికీ అందుబాటు లో ఉండేటటువంటి, అన్ని వర్గాల ను కలుపుకొని పోయేటటువంటి, నిర్వహణ సులభతరం గా ఉండేటటువంటి డిజిటల్ పబ్లిక్ గూడ్స్ ను సృష్టించడం కోసం సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకొన్నాం. ఈ డిజిటల్ పబ్లిక్ గూడ్స్ కారణం గా సామాజిక సురక్ష, విత్తపరం గా అన్ని వర్గాల ను కలుపుకొనిపోవడం లతో పాటు ఎలక్ట్రానిక్ పేమెంట్స్ వంటి విభిన్న రంగాల లో క్రాంతికారి ప్రగతి కూడా చోటు చేసుకొన్నది.

ఈ కారణాలు అన్నిటి రీత్యా భారతదేశం పోగేసుకొన్న అనుభవాలు ప్రపంచ స్థాయి పరిష్కార మార్గాల ను వెదకడం కోసం కావలసినటువంటి అంతర్ దృష్టి ని ప్రసాదించ గలుగుతాయి.

జి20 కి అధ్యక్షత వహించే కాలం లో, మేం భారతదేశం యొక్క అనుభవ సారాన్ని, భారతదేశం యొక్క జ్ఞానాన్ని మరియు భారతదేశం ఆవిష్కరించిన నమూనాల ను అన్యుల కోసం, మరీ ముఖ్యం గా అభివృద్ధిశీల దేశాల కోసం అవి అనుసరించదగ్గ విధం గా ప్రతిపాదించనున్నాం.

మన జి20 కూటమి ప్రాథమ్యాల ను– కేవలం జి20 భాగస్వామ్య దేశాల ను సంప్రదించడం తోనే సరిపెట్టకుండా, చాలా సందర్భాల లో వాటి అభిప్రాయాల ను వినిపించే దుకు అయినా అవకాశం లభించకుండా పోతున్న అటువంటి పేద దేశాలన్నిటి ని కూడా ను సంప్రదించడం ద్వారా – నిర్ణయించడం జరుగుతుంది.మన ప్రాథమ్యాలు ఏ విధం గా ఉంటాయి అంటే అవి మనకు ఉన్నటువంటి 'ఒకే భూమి' ని సంరక్షించుకోవడం పైన, మన 'ఒకే పరివారం' సభ్యుల మధ్య సద్భావన ను అంకురింపచేయడం పైన, అలాగే మన అందరి యొక్క 'ఏక భవిష్యత్తు' పట్ల ఆశ ను చిగురింప జేయడం పైన శ్రద్ధ తీసుకొంటాయి.

మన భూ గ్రహాన్ని పోషించుకోవడం కోసం, ప్రకృతి విషయం లో ధర్మకర్తృత్వ భూమిక ను పోషిస్తూ వస్తున్నటువంటి భారతదేశం యొక్క సంప్రదాయాల వెలుగు లో దీర్ఘకాలం మనుగడ లో ఉండేటటువంటి మరియు పర్యావరణం తో స్నేహపూర్వకం గా నడుచుకొనేటటువంటి జీవన సరళు ల లను మనం ప్రోత్సహించుకొందాం.

మానవ పరివారం సభ్యుల మధ్య పరస్పర సద్భావన ను పెంపొందింపచేయడం కోసం, ఆహారం, ఎరువులు మరియు చికిత్స ఉత్పత్తుల ను ప్రపంచవ్యాప్తం గా సరఫరా చేయడం లో రాజకీయాలు చోటు చేసుకోకుండా ఉండడానికి మనం కృషి చేద్దాం. మనం అటువంటి కృషి ని చేసినప్పుడు, భౌగోళిక ఉద్రిక్తత లు, రాజకీయ ఉద్రిక్తత లు సాటి మానవుల కు సంకట స్థితుల ను సృష్టించ జాలవు.

మన కుటుంబాల లో వలెనే ఎవరి అవసరాలు అయితే చాలా ఎక్కువ గా ఉంటాయో వారి ని గురించి మనం ముందు గా పట్టించుకొని తీరాలి.

మన భావి తరాల లో ఆశల ను రేకెత్తించడం కోసం, పెద్ద ఎత్తున విధ్వంసాన్ని కలగజేసేటటువంటి ఆయుధాల ద్వారా తలెత్తే ముప్పుల ను తగ్గించడం మరియు ప్రపంచ సురక్ష ను పెంపొందింప చేయడం అనే అంశాల పై అత్యంత శక్తిశాలి దేశాల మధ్య నిజాయితీ గల చర్చ జరిగేటట్టు మనం ప్రోత్సహించుదాం.

భారతదేశం అమలు పరచేటటువంటి జి20 కార్యక్రమాల పట్టిక అన్ని వర్గాల ను కలుపుకొని పోయేటటువంటిది గాను, మహత్వాకాంక్షల తో నిండినది గాను, చేత లు ప్రధానమైంది గాను మరియు నిర్ణయాత్మకం అయింది గాను ఉంటుంది.

జి20 కి అధ్యక్ష బాధ్యతల ను భారతదేశం నెరవేర్చేటటువంటి కాలాన్ని సంరక్షణ, సద్భావం మరియు ఆశల తో కూడినటువంటి కాలం గా తీర్చిదిద్దడం కోసం ఏకతాటి మీద నిలబడదాం రండి.

మనిషి ప్రయోజనాల కు పెద్ద పీట ను వేసే తరహా ప్రపంచీకరణ కు తావు ను ఇచ్చే ఓ కొత్త వ్యవస్థ ను నిర్మించడం కోసం మనం కలసి పాటుపడదాం రండి.

## ఇప్పుడిప్పుడే టీడీపీకి వీస్తున్న సానుకూల పవనాలు

హైదరాబాద్ డిసెంబర్ 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ );'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి' నినాదంతో వైసీపీ ప్రభుత్వంపై యుద్ధం చేయాలని నిర్ణయించుకున్న టీడీపీకి ఇప్పుడిప్పుడే సానుకూల పరిణామాలు ఎదురవుతు న్నాయి. ఇంకా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించలేదు. అయితే.. సోషల్ మీడియాలో మాత్రం దీనిని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. అసలు ప్రజల మూడ్ ఎలా ఉంది? అనే దానిపై టీడీపీ అభిప్రాయాలు సేకరిస్తోంది. ఈ క్రమంలో తాజాగా అందిన ఫీడ్ బ్యాక్ ప్రకారం.. బాగానే ఉందని సమాచారం అందినట్టు తెలిసింది.గత ప్రభుత్వం అంటే.. టీడీపీ చేపట్టిన అనేక కార్యక్రమాలను ఈ ప్రభుత్వం రద్దు చేసింది. వాటిని ఉటంకిస్తూ.. ఐటీడీపీ వింగ్ ఈ ప్రచారం చేసింది. ''అప్పట్లో ఐదురూపాయలకే అన్నం. ఇప్పుడు 100 రూపాయలు ఇచ్చినా సున్నం.. ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి"– "అప్పట్లో ముస్లిం యువతుల పెళ్లిళ్లకు కానుకలు ఇచ్చేందుకు షరతులు లేవు. ఇప్పుడు టెన్త్ పాస్. ఆర్థిక స్థాయి వంటివి చూపించాల్సి వస్తోంది. ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి'' అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. వీటికి సాధారణ ప్రజల నుంచి యువత వరకు కూడా మంచి స్పందన వస్తోంది. ఆయ పోస్టులకు లైకులు.. కామెంట్లుకూడా పెరుగుతున్నాయి. దీంతో ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అనేనినాదంపై కొంత వరకు తర్జన భర్జన పడిన పార్టీ తాజాగా సమాచారంతో ఒకింత ఊపిరి పీల్చుకుంటున్నట్టు అయిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.మరోవైపు ఈ కార్యక్రమాన్ని జిల్లాల్లో మరింత ప్రచారం చేసేందుకు ఐటీడీపీకే బాధ్యతలు ఎక్కువగా అప్పగించాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఖర్మ కార్యక్రమం ప్రారంభం కాకుండానే ఇది సక్సెస్ అయిందని పార్టీ నేతలు చెబుతున్నారు. గత ఏడాది కాలంలో రెండు కీలక కార్యక్రమాలు చేపట్టారు. ఒకటి బాదుడే బాదుడు కార్యక్రమం.

ఇప్పుడు ఖర్మ.బాదుడే బాదుడు ప్రజల్లోకి బాగానే వెళ్లింది. ముఖ్యంగా మాస్ను బాగానే ఆకట్టుకుందని అంటున్నారు. ఇప్పుడు ఖర్మ కూడా అదే రేంజ్లో ఉంటుందని అంటున్నారు. మొత్తానికి తాజా పరిణామాలతో టీడీపీలో జోష్ పెరిగిందని చెబుతున్నారు.

# జేసీ ప్రభాకర్ రెడ్డికి ఈడీ షాక్.. రూ.22.10 కోట్ల ఆస్తుల అటాచ్

హైదరాబాద్ డిసెంబర్ 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డి సోదరుడు జేసీ ప్రభాకర్ రెడ్డికి ఈడీ షాకిచ్చింది. బీఎస్–4 వాహనాల రిజిస్ట్రేషన్లలో అవకతవకలకు సంబంధించి ప్రభాకర్ రెడ్డి కంపెనీకి చెందిన రూ.22.10 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. ఆయన అనుచరుడు గోపాల్‌రెడ్డి ఆస్తులను కూడా అటాచ్ చేసింది. వీటిలో దివాకర్ రోడ్‌లైన్స్, జటధా ఇండస్ట్రీస్, సి.గోపాల్ రెడ్డి అండ్ కో ఆస్తులు కూడా ఉన్నాయి.సుప్రీంకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా బీఎస్–4 వాహనాల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు గుర్తించామని ఈడీ పేర్కొన్నది. జటధర ఇండస్ట్రీస్, గోపాల్‌రెడ్డి అండ్ కో బీఎస్–4 వాహనాలను కొనుగోలు చేసిందని చెప్పారు. వాటి రిజిస్ట్రేషన్లలో అవకతవకలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు.బీఎస్ 3 వాహనాలను బీఎస్ 4 వాహనాలుగా నకిలీ ధృవపత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించారని జేసీ ప్రభాకర్ రెడ్డిపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. గడువు తీరి విక్రయం కాకుండా ఉన్న 154 లారీలను నాగాలాండ్‌లో స్క్రాప్ కింద కొనుగోలు చేశారు. వాటిని 2018లో నాగాలాండ్‌లో రిజిస్ట్రేషన్ చేశారు. వీటిలో కొన్నింటిని ఇతరులకు విక్రయించారు. మరికొన్నింటిని జేసీ కంపెనీ నిర్వహిస్తుంది. అయితే ఈ వాహనాలు కొనుగోలు చేసిన కొందరు.. నకిలీ పత్రాలతో తమకు కట్టబెట్టారని జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా మనీలాండరింగ్ కేసు నమోదుచేసిన ఈడీ.. విచారణ ప్రారంభించింది. ఇందులో భాగంగా జేసీ సోదరుల ఇండ్లలో అధికారులు సోదాలు నిర్వహించారు. జేసీ ప్రభాకర్ రెడ్డిని ఇప్పటికే విచారించిన విషయం విధితమే.

## "బీసీల బంధు" పథకాన్ని ప్రవేశపెట్టి పదిలక్షల రూపాయలు ఇవ్వాలి

### –బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడాల సుదాకర్ డిమాండ్–

హైదరాబాద్ డిసెంబర్ 1: మ(ఎక్స్ ప్రెస్ న్యూస్ );త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి పదివేల కోట్లు కేటాయించాలని, 10 వేల కోట్లలో బీసీల సబ్–ప్లాన్ ను ప్రవేశపెట్టి,"బీసీల బంధు" పథకాన్ని ప్రవేశపెట్టి పదిలక్షల రూపాయలు ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడాల సుదాకర్ డిమాండ్ చేసారు.ముఖ్యమంత్రి గారు గత 15 నెలల క్రితం నెలలో "బిసి బంధు" పథకాన్ని ప్రవేశ పెడతామని హామీ ఇచ్చారు. హామీ ఇచిన విషయాన్ని ఈ సందర్భంగా సుదాకర్ ముదిరాజ్ గుర్తు చేసారు.అలాగే బడ్జెట్లో బిసి కార్పొరేషన్ కు సబ్సిడీ రుణాల కోసం రూ. 5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, 5 సంవత్సరాల క్రితం బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల కోసం 5 లక్షల 77 వేల మంది దరఖాస్తు చేసుకోగా 40 వేల మందికి సబ్సిడీ రుణాలు ఇచ్చారు. మిగతా 5 లక్షల 37 వేల మంది దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నవి. వీరికి సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి ఈ బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేసారు.ఓ.ః.అ కార్పొరేషన్ కు 2 లకోట్లు కేటాయించాలని,12 బి.సి కులాల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో 4 వేల కోట్లు కేటాయించాలని సుదాకర్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

## వంగాల దంపతుల కు ఘన సత్కారం



హైదరాబాద్ డిసెంబర్ 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ );జంటనగరాలలో తన మ్యారేజ్ బ్యూరో ద్వార వివాహ సంబందాలు కుదుర్చడం కో తన కంటూ స్థానం సంపాదించుకున్న వంగాల సుజాత బాలరాజు దంపతులను మ్యారేజ్ బ్యూరో సంఘాల జేఏసీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ నేతుత్వం లో ఘనంగా సత్కరించారు. జంటగానరాల కు 60 కిలో మీటర్ల పరిధిలోని మ్యారేజ్ బ్యూరో సభ్యులు వంగాల సేవలను ప్రశంసిస్తూ సత్కరించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు రవీందర్ గౌడ్, పన్యాల మమత, సాయిలు గౌడ్, రాజేశ్వరి పద్మశాలి, స్వప్న, శాంతి నాయుడు, మంజుల గౌడ్, పద్మావతి, నాగుల మహాలక్ష్మి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తుల పరిరక్షణకు సబ్సిడీపై పథకాల అమలు: మంత్రి కొప్పుల

జగిత్యాల డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : రాష్ట్రంలో కులవృత్తులు అంతరించకుండా కాపాడేందుకు సీఎం కేసీఆర్ అనేక పథకాలను సబ్సిడీపై అమలు చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మపురి మండలం గోదావరి లో రెండు లక్షల చేప పిల్లలను నీటిలో నీటిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మత్స్యకారులకు రాయితీపై వాహనాలు, వలలు, తెప్పలు, ఇతర సామాగ్రిని సబ్సిడీ పై అందజేస్తున్నారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో సొసైటీలను ఏర్పాటు చేసి నూతన భవనాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో సొసైటీల్లో ఉన్న మత్స్యకారులకు చేపలు పట్టుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కల్పించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తెలంగాణ లోను వివేకానందరెడ్డికి న్యాయం జరుగదు

### -మాజీ మంత్రి, బీజేపీ నేత ఆదినారాయణరెడ్డి

న్యూఢిల్లీ డిసెంబర్ 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసు విచారణను తెలంగాణకు బదిలీ చేసినా అక్కడ కూడా న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని మాజీ మంత్రి, బీజేపీ నేత ఆదినారాయణరెడ్డిఅభిప్రాయపడ్డారు. వివేకా కేసు బదిలీపై ఆయన మిడియాతో మాట్లాడారు. కేసీఆర్-జగన్.. ఇద్దరూ ఒకటే కాబట్టి తెలంగాణలో కూడా న్యాయం జరుగుతుందా? అన్న అనుమానాలు చాలా మంది వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. "వివేకానందరెడ్డిని గుండెలో పోటు పొడిచి గుండెపోటుగా మార్చారు. ఆలస్యంగా వచ్చిన జగన్ ఆ రోజు కట్టుకథలతో రక్తి కట్టించారు. ఆనాడు చంద్రబాబు వేసిన సిట్‌పై నమ్మకం లేదు.. సీబీఐ విచారణ కావాలని జగన్ డిమాండ్ చేశారు. ఇప్పుడెందుకు ఆ డిమాండ్ చేయడం లేదు. పక్కా ప్రణాళికతో వివేకానంద రెడ్డిని హత్య చేసి కట్టుకథలు అల్లారు. జగన్ మోహన్ రెడ్డి పదవికి రాజీనామా చేయడమే కాదు.. రాజకీయాల నుంచి తప్పుకోవాలి. 175 తప్పులు చేసినందుకా వైసీపీకి 175 సీట్లు వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఇవ్వాలి. ముఖ్యమంత్రి సిగ్గు, శరం లేకుండా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేశారని వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలి. హత్యలు చేసినందుకా? అవినీతి చేసినందుకా? అమరావతిలో అగ్గి పెట్టినందుకా?." అంటూ జగన్ సర్కార్‌ను ఆదినారాయణరెడ్డి ప్రశ్నించారు.

# మరోసారి మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో సీబీఐ సోదాలు

కరీంనగర్ డిసెంబర్ 1: (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో సీబీఐ అధికారులు సోదాలు చేస్తున్నారు. మంత్రి నివాసంతోపాటు ఆయన సోదరులు, బంధువుల ఇళ్లల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో ఈడీ, ఐటీ అధికారులు మంత్రి గంగుల ఇంట్లో సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. మరోసారి అధికారులు మంత్రి గంగుల ఆయన సోదరులు, బంధువుల ఇళ్లల్లో సోదాలు చేయడం కలకలంరేపుతోంది. గ్రానైట్ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. దీనికి సంబంధించి మంత్రి సోదరుడిని ఇప్పటికే ఈడీ అధికారులు హైదరాబాద్‌లో విచారించారు. ఈ నేపథ్యంలో అధికారులు మరోసారి గంగుల కమలాకర్ నివాసం, ఆయన సోదరుల ఇంటికి రావడం రాజకీయంగా కలకలం రేగుతోంది. అధికారులు మూడు బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహిస్తున్నారు. కాగా ఢిల్లీలో అరెస్టయిన నకిలీ సీబీఐ అధికారి శ్రీనివాస్ కేసులో మంత్రి గంగుల కమలాకర్‌కు విచారణకు సంబంధించిన సమన్లు ఇచ్చేందుకు ఆయన ఇంటికి సీబీఐ బృందం వెళ్ళింది. నకిలీ సీబీఐ అధికారి మంత్రి కమలాకర్‌తో టచ్‌లో ఉన్నట్లు సీబీఐ నిర్ధారించింది. నకిలీ సీబీఐ అధికారి శ్రీనివాస్ చాలా కాలంగా పలువురు రాజకీయ నాయకులతో సంప్రదింపులు జరిపి.. ఈడీలో చాలా మంది సీనియర్ అధికారులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ప్రచారం చేసుకున్నారు.ఇటీవల గంగుల కమలాకర్‌కు చెందిన గ్రానైట్ సంస్థలపై ఈడి సోదాలు చేసిన విషయం తెలిసిందే. ఈడీ సోదాల నుంచి ఉపశమనం పొందేలా చూస్తానంటూ గంగుల కమలాకర్‌కు నకిలీ సీబీఐ శ్రీనివాస్ హామీ ఇచ్చినట్టు సమాచారం. అందుకు ప్రతిగా కోటి రూపాయలు డిమాండ్ చేసినట్టు తెలియవచ్చింది. ఢిల్లీలోని తమిళనాడు భవన్‌లో నకిలీ సీబీఐ ఆఫీసర్ శ్రీనివాసుని సీబీఐ అదుపులోకి తీసుకుంది. నోటీసులు అందుకున్న గంగుల కమలాకర్, ఆయనతో పాటు నోటీసులు అందుకున్న రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గురువారం ఢిల్లీలోని సీబీఐ కార్యాలయంలో హాజరుకావాలని ఈడీ పేర్కొంది. దీంతో మంత్రి గంగుల, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రేపు ఢిల్లీ వెళ్ళనున్నట్టు సమాచారం.

# ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ

### - వైరా పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీజీపీ వై.నాగిరెడ్డి



ఖమ్మం, డిసెంబర్ 1: : (నేటినిజం ప్రతినిధి): ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణలో వుంటాయని అడిషనల్ డీజీపీ వై.నాగిరెడ్డి అన్నారు. వైరా పోలీస్? స్టేషన్ ను అడిషనల్ డీజీపీ వై.నాగిరెడ్డి సందర్శించారు. గురువారం ఉదయం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి విచ్చేసిన అడిషనల్ డీజీపీ ని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ తో కలసి వైరా పోలీస్ స్టేషన్ సందర్శించి పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్? నిర్వహణ, పోలీసుల పనితీరు, స్టేషన్? రికార్డులను తనిఖీ చేశారు. కేసుల వివరాలు, శాంతి భద్రతల ఆంశలపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ... వైరా డివిజన్ పరిధిలో నేరాలు అదుపులో వున్నాయని అన్నారు. అదేవిధంగా గతంలో కంటే రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గించడంలో ప్రజలు పూర్తి సహకారం అందించారని తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది చక్కని పనితీరుతో నేరాల సంఖ్య క్రమంగా తగ్గించారని అన్నారు. భవిష్యత్తులో కూడా రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని భద్రత పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సంబంధిత శాఖలతో సంప్రదించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధానంగా విధినిర్వహణలో రాణించడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలందించించిన బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ బూక్య బాల్య ను అభినందిస్తూ.. సర్టిఫికేట్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ అవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైరా ఏసిపి రహెమాన్, సిఐ సురేష్ కుమార్, మధిర సిఐ మురళీ, ఎస్సైలు పాల్గొన్నారు.

# డిస్కమ్‌లు దాదాపు రూ. గత 5 నెలల్లో 1,68,000 కోట్ల కరెంట్ బకాయిలు చెల్లించాయి

న్యూఢిల్లీ, డిసెంబర్ 1: విద్యుత్ (ఎల్పీఎస్ సంబంధిత విషయాలు) రూల్స్, 2022 అమలు వల్ల ఉత్పత్తి చేసే కంపెనీలు, ట్రాన్స్‌మిషన్ కంపెనీలు వ్యాపారులతో సహా సప్లయర్‌ల బకాయిల రికవరీలో గణనీయమైన మెరుగుదల కనిపించింది. రాష్ట్రాల మొత్తం బకాయిలు రూ. 1,37,949 కోట్ల నుంచి 03.06.2022 నాటికి రూ. 24,680 కోట్లకు తగ్గాయి. కేవలం నాలుగు (4) ఈఎంఐల రూ. 1,13,269 కోట్లను సకాలంలో చెల్లించారు. 5 రాష్ట్రాలు రూ. 24,680 కోట్ల ఈఎంఐ చెల్లింపు కోసం 16,812 కోట్లను పీఎఫ్సీ ఉ ఆర్ఈసీ నుండి తీసుకున్నాయి. ఎనిమిది రాష్ట్రాలు తమ స్వంత ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నాయి. చర్యలను తప్పించుకోవడానికి పంపిణీ సంస్థలు కూడా తమ ప్రస్తుత బకాయిలను సకాలంలో చెల్లిస్తున్నాయి. డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు గత 5 నెలల్లో దాదాపు రూ. 1,68,000 కోట్లు చెల్లించాయి. ప్రస్తుత బకాయిలను చెల్లించనందుకు కేవలం ఒక డిస్ట్రిబ్యూషన్ యుటిలిటీ అంటే జేబీవీఎన్ఎల్ మాత్రమే నియంత్రణలో ఉంది. ట్రిగ్గర్ తేదీలో పంపిణీ కంపెనీల బకాయిలు 18.08.2022 నాటికి. రూ. 5085 కోట్ల నుండి రూ. 205 కోట్లకు తగ్గాయి. ఇప్పటివరకు సాధించిన ఫలి తాల ఆధారంగా, ఎల్పీఎస్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం వల్ల దేశంలో విద్యుత్ రంగం ఆర్థికంగా మెరుగుపడుతుందని వినియోగదారులకు విశ్వసనీయమైన 24లీ7 విద్యుత్తును అందించడానికి పెట్టుబడిని ఆకర్షిస్తుందని భావిస్తున్నారు.

# హార్టీకల్చర్ క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమంతో రైతులకు ప్రయోజనం :కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ నరేంద్రసింగ్ తోమర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 1: కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ హార్టీకల్చర్ క్లస్టర్ డవలప్‌మెంట్ ప్రోగ్రాం (సిడిపి)ను రూపొందించింది. ఈ కార్యక్రమం సరిగా అమలు జరిగేలా చూసేందుకు కేంద్ర వ్యవసాయం ,రైతు సంక్షేమ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి కైలాశ్ చౌదరి వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రధాన లక్ష్యం వ్యవసాయ రంగాన్ని ప్రమోట్ చేయడం, రైతుల రాబడిని పెంచడమేనని అన్నారు. రైతులకు వారు పండిరచిన పంటకు సహేతుక ధర వచ్చేట్టు చేయడం, తమ లక్ష్యమని అన్నారు. అందువల్ల ప్రభుత్వం తీసుకువచ్చే ఏ కార్యక్రమం, పథకం పరమోన్నత లక్ష్యం రైతుల ప్రయోజనాలను కాపాడడమేనని ఆయన అన్నారు.

క్లస్టర్ డవలప్‌మెంట్ ప్రోగ్రాం అమలు ద్వారా దేశంలో హార్టీకల్చర్ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు ప్రయోజనం పొందేట్టుచూడనున్నామన్నారు. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, పశ్చిమబెంగాల్, మణిపూర్, మిజోరం, జార్ఖండ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాలను ఎంపికచేసిన 55 క్లస్టర్ల జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఆయా పంటల ఆధారంగా వీటిపై దృష్టిపెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం అమలు కోసం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చి (ఐసిఎఆర్) , దాని అనుబంధ సంస్థల వద్ద అందుబాటులో ఉన్న భూమిని వినియోగించుకోవడం జరుగుతుందని అన్నారు. పంటల వైవిధ్యీకరణ గురించి కూడా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఉత్పత్తి అయిన సరకుకు మార్కెట్ కల్పించడం, సామర్ధ్యాల నిర్మాణం వంటి వాటిని ఈ కార్యక్రమంతో అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు.

వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ చౌదరి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం కింద మౌలిక సదుపాయాల జియోటాగింగ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనివల్ల చిన్నరైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. పంట పొలాలలో చేపట్టే వివిధ కార్యకలాపాల ట్రాకింగ్, పర్యవేక్షణకు ఇది ఉ పయోగపడుతుందన్నారు. క్లస్టర్ డవలప్‌మెంట్ ప్రోగ్రాం దేశంలోని మొత్తం హార్టీకల్చర్ రంగం పరిస్థితులను పరివర్తనచెందించే శక్తి కలిగి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. మల్టీమోడల్‌ట్రాన్స్‌పోర్ట్ ను ఉపయోగించి చిట్టచివరి ప్రాంతానికి కూడా సేవలు అందేట్టు చూడడానికి, సకాలంలో సమర్ధవంతంగా హార్టీకల్చర్ ఉత్పత్తుల తరలింపు, రవాణాకు ఇది అవకాశం కల్పిస్తుందని అన్నారు.

సిడిపి, ఆయా క్లస్టర్‌లకు ప్రత్యేకమైననే బ్రాండ్‌లను రూపొందిస్తుందని, ఇది ఆర్థికరంగానికి చేయూతనివ్వడమే కాక, వీటిని జాతీయ అంతర్జాతీయ వాల్యూచెయిన్‌తో అనుసంధానం చేస్తుందని అన్నారు. దీనిద్వారా రైతులకు పెద్ద మొత్తంలో రాబడి వస్తుందన్నారు. సిడిపి 10 లక్షల మంది రైతులకు, సంబంధిత స్టేక్ హోల్డర్లకు ప్రయోజనం కలిగించనుంది. సిడిపి లక్షిత పంటలకు 20 శాతం వరకు ఎగుమతులు మెరుగుపరిచే లక్ష్యంతో ఉంది. ఇది క్లస్టర్ ప్రత్యేక బ్రాండ్‌లను రూపొందించడంతోపాటు, క్లస్టర్ పంటలను పోటీకి నిలబెట్టనుంది. సిడిపి ద్వారా పెద్దఎత్తున హార్టీకల్చర్ రంగంలో పెట్టుబడులు తరలి రానున్నాయి.

ఈ సమావేశం సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ నరేంద్రసింగ్ తోమర్ క్లస్టర్ వారీగా 12బ్రోచర్లను విడుదల చేశారు. ఇందులో వివిధ ప్రభుత్వ పథకాల కింద ఆయా పంటలకు ఆర్థిక సహాయం పొందేందుకు అవకాశం ఒటి వాటిని పేర్కొన్నారు. ప్రధానంగా దృష్టిపెడుతున్న పంటలు, ఎగుమతులకు అవకాశాలు, విలువజోడిరపు వంటి వాటి గురించిన సమాచారం కూడా ఇందులో పేర్కొన్నారు.కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ మనోజ్ అహుజ, సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రియరంజన్ , హార్టీకల్చర్ కమిషనర్ శ్రీ ప్రభాత్ కుమార్, వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన పలువురు అధికారులు, నేషనల్ హార్టీకల్చర్ బోర్డ్ (ఎన్‌హెచ్‌బి)కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# టియోనా'ని ప్రారంభించిన పానాసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ ఇండియా

### -భారతదేశంలో మిడ్-మాడ్యులర్ స్విచ్ పరిధి విస్తరణ

హైదరాబాద్, డిసెంబర్ 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఎలక్ట్రికల్ స్విచ్‌ల యొక్క అతిపెద్ద తయారీదారు మరియు దేశంలోని అతిపెద్ద ఎలక్ట్రిక్ కంట్రోల్ మోడ్యులర్ కంపెనీలలో ఒకటైనా పానాసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ ఇండియా, ఈ రోజు 'టియోనా' పేరుతో - సరికొత్త మిడ్-మాడ్యులర్ స్విచ్ శ్రేణిని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది.



ఈ సొగసైన స్విచ్‌ల యొక్క శ్రేణి వివిధ సైజులు మరియు డిజైన్లలో అందుబాటులో ఉంటాయి, మొత్తంగా ముందుగా ఉన్న స్విచ్ల పోర్ట్‌ఫోలియోకు విలాసవంతమైన శ్రేణిని జోడిస్తుంది. టియోనా ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఆధునిక వినియోగదారులను తమ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే ఉత్పత్తులను ఎంచుకునే, వారి అభిరుచిని దృష్టిలో ఉంచుకుని సమగ్ర శ్రేణిలో అందంగా రూపొందించబడిన వివిధ రంగుల స్విచ్‌లు, సాకెట్లు, సపోర్ట్ యాక్సెసరీలు మరియు మాడ్యులర్ ప్లేట్‌లు ఉ న్నాయి. వీటిని ఇతర మార్కెట్‌లకు విస్తరించే ముందు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటకలలో మొదటగా విడుదల చేశారు.కార్బన్ నిక్షేపణ రహిత సదుపాయాన్ని చేర్చడం ద్వారా వినియోగదారుడు డబ్బుకు పూర్తి విలువను పొందుతారని పానాసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ ఇండియా హామీ ఇచ్చింది, దీని ఫలితంగా అధిక మన్నిక మరియు గొప్ప పనితీరు ఉంటుంది. ఈ మోవి -మార్క్ చేయబడిన సిరీస్‌లో ఇంజినీరింగ్ ఈఖీ గ్రేడ్ ఞఒ స్టెబిలైజ్డ్ పాలికార్బోనేట్ మెటీరియల్, మెరుగైన విద్యుత్ ప్రసరణ మరియు ఉత్పత్తికి దీర్ఘకాలపు మన్నిక కోసం బైమెటల్ రివెట్లు, స్పార్క్ విజిబిలిటీని నిరోధించడానికి ఆర్క్ షీల్డ్, ఎఖ20 ప్రొటెక్షన్ మరియు తుది వినియోగదారుల భద్రత కోసం అన్ని అవుట్‌లెట్‌ల కోసం చైల్డ్ సేఫ్టీ షట్టర్‌ని ఉపయోగిస్తుంది. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్, యోషియుకి కటో మాట్లాడుతూ, "అందమైన డిజైన్‌లతో అత్యాధునిక స్విచ్‌లను అందించే "టియోనా"ను దక్షిణ భారత దేశ మార్కెట్‌కు పరిచయం చేయడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ నూతన శ్రేణి స్విచ్ ల పరిచయం మా స్థాయిని మరింత బలోపేతం చేస్తుందన్నారు.

# గంగపుత్రుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు తగదు

### -బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి కోవూరి సత్యనారాయణ గౌడ్

హైదరాబాద్ డిసెంబర్ 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); రాష్ట్రం లోని గంగపుత్రులను ప్రభుత్వం చిన్న చూపు చుస్తున్నది జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ఆరోపించారు. రసూల్ పుర లో వృత్తిని ఆదారం చేసుకొని జీవిస్తున్న ఐదువేల మందికి కనీసం ఉండడానికి ఇల్లు, వైద్యం, న్యాయం, ఉద్యోగం రాష్ట్ర ప్రభుత్వం నుండి అందటం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు రసూల్ పుర గంగపుత్ర సంఘం ప్రతినిధులు కోవూరి సత్యనారాయణ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. గంగపుత్రపు సంఘం వారికి ప్రభుత్వ ఫలాలు అందే వరకు అలుపెరుగని పోరాటాలు చేయడానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గంగపుత్ర సంఘం వారి పట్ల మరియు అణగారిన కులాల పట్ల చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రజలమైన



మేము ఓటు వేసి నాయకులను చట్టసభల్లోకి పంపిస్తే , చట్టసభల్లో మా బాధక సాధకల గురించి మాట్లాడతారని ఆశిస్తే, నాయకులైన మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రం వారి యొక్క స్వలాభాల కోసం మాత్రమే పాటుపడుతున్నారనివిమర్శించారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అణగారిన కులాల వారికి సమన్వయ న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో న్యాయవాది భగవంతరావు, రసూల్ పుర గంగపుత్ర సంఘం అధ్యక్షులు బి ఎల్లయ్య, జాయింట్ సెక్రటరీ జగన్, నర్సింలు, ఎం రాజు, గంగపుత్ర సంఘం సభ్యులు మరియు గంగపుత్ర సంఘం మహిళా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నం పెట్టె రైతులకు అండగా తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి

### -రైతుల హక్కుల పరిరక్షణ కు ప్రజలు కలిసి ముందుకు రావాలి

### -రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి, టేకుల మంజులా రెడ్డి పిలుపు

హైదరాబాద్, డిసెంబర్ 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ );దేశానికి రైతే వెన్నుముఖ అని,రైతు దే రాజం లేదని,దేశానికి అన్నం పెట్టె రైతులకు ప్రభుత్వాలు అన్ని విదాల అండగా నిలువాలని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి,రంగా రెడ్డి జిల్లా అధ్యక్షురాలు టేకుల మంజులా రెడ్డి డిమాండ్ చేసారు..స్వతంత్ర పోరాటం లో రైతుల పాత్ర అమోగమైనదన్నారు.'జై జవాన్ జై కిసాన్' 'అన్న నినాదం తో స్వతంత్రం సిద్ధించిన విషయాన్ని ఈ సందర్బంగా మంజులా రెడ్డి గుర్తు చేసారు. కాని నేడు దేశం లో రైతుల బ్రతుకులు అగమ్య గోచరంగా మారాయని, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ముందు నుయ్యి..వెనుక గొయ్యి లా మారిందని తద్వార సరైన పంట పండక , అప్పులు తీర్చలేక ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని మంజులా రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. పార్టీలు వేరైనా రైతులంతా ఒక్కటేనని,రైతులకు కోసం ఆరాటం రైతులకోసం పోరాటం, అన్న నినాదం తో తమ సమితి ముందుకు వెళు తున్నట్లు తెలిపారు. దుక్కి దున్నటం నుంచి వంట అమ్ముకునే వరకు అడుగడుగునా అంతా కల్తి అని, విత్తనాలు, ఎరువులు కల్తీ గాళ్ళు ,నకిలీ గాళ్లు వీళ్ళ బారి నుండి రైతులను కాపాడుకోవలసిన భాధ్యత ప్రతి ఒక్క పౌరుని పై ఉందన్నారు.నిజాం రాజుల నిరంతశత్వం నుండి బయటపడిన తర్వాత కూడా రైతన్న అభివృద్ధికి నోచుకోకపోవడం బాదాకరమన్నారు.. రైతు అనే వాడు నేడు కొంతమంది రాజకీయ నాయకుల రాక్షసత్వానికి బలైపోతున్నాడన్నారు. రైతు అనే వాడికి మోసపోవడమే తెలుసు కానీ మోసం చేయటం తెలియదని, అసలు రైతుగా పుట్టడమే శాపం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. నేడు రాజకీయ నాయకులు, ప్రైవేటు వ్యాపారస్తులు, దళారికేటుగాళ్ల మోసగాళ్ళు, కూటమిలో పడి రైతు అనే అమాయకుడు బలైపోతున్నారని అన్నారు. రైతులను కాపాడుకోవలసిన భాధ్యత ప్రతి ఒక్క పౌరుని పై ఉ ందన్నారు.ఆనాటి నుంచి ఈనాటి వరకు రైతుల కొట్లాట అంతా వారి మౌలిక సదుపాయాలైన భూమి, చీకు, నిధులు, లియామకాలు, ఇన్పుట్స్, మరియున్ఫ్రాస్టక్చర్స్, పంటరుణాలు, నాణ్యమైన విత్తనాలు, కల్తీలేని ఎరువులు, కల్తీలేని పురుగుమందులు, సరళమైన మార్కెటింగ్ విధానంలో సమూలమైన మార్పులు, మరియు భూనిర్వాసితులకు చట్టపరమైన నిర్భ పరిహారాలు అందించవలసిన భాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఉందన్నారు. పడవు వద్ద భూములు పచ్చబడలా, పరాయి పాలన లో బెరబడ్డ నలం తలరాతలు మారేలా. ఉరువాడ ఏకం కావాలి. రంది పడిన మన రైతు గుండె నిమ్మలం కావాలి. కంచంలోకి నాలుగు మెతుకులు రావాలి. చేతి ఐదు వేలు నోట్లోకి పోవాలి, కొలువులు దొరకని మన పోరగాళ్లు పొలం బాట పట్టాలి. రైతు బాధినత్వంకు చరమగీతం పాడాలి. చివరాకరికి రైతుబిడ్డలు తలెత్తుకొని బ్రతకాలి. ఇవన్నీ జరగాలంటే ముం దుగా ఇక్కడ వచ్చిన మనందరం ఏకమై తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యు లు కావాలని మంజులా రెడ్డి పిలుపు నిచ్చారు.

# అత్యాచార దోషులను విడుదల చేయడాన్ని సుప్రీంలో బిల్కిస్ బానో సవాల్

న్యూ డిల్లీ డిసెంబర్ 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ );2002 గోద్రా అల్లర్లలో తనపై సామూహిక సవాల్ చేస్తూ బిల్కిస్ బానో సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అత్యాచారానికి పాల్పడిన 11 మందిని దోషులను ముందస్తుగా విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ బిల్కిస్ బానో సుప్రీం కోర్టును ఆశ్రయించారు. నిందితుల విడుదలపై సర్వోన్నత న్యాయస్థానంలో బుధవారం రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. దోషులను విడుదల చేసేందుకు 1992 నాటి రెమిషన్ నిబంధనలను వర్తింపజేసేందుకు గుజరాత్ ప్రభుత్వానికి అనుమతి ఇస్తూ సుప్రీంకోర్టు 13న ఉత్తర్వులను పునః సమీక్షించాలని బిల్కిస్ బానో కోరారు.బిల్కిస్ బానో తరఫు న్యాయవాది పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ దృష్టికి తీసుకెళ్లగా.. ఇంతకు ముందు దాఖలైన పిటిషన్‌తో కలిపి విచారించవచ్చా? ఒకే బెంచ్ ముందు విచారించవచ్చా? అనే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. బిల్కిస్ బానో కేసులో ఇప్పటి వరకు సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. ఇంతకు ముందు అక్టోబర్ 21న 'నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉ మెన్' దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు ఇప్పటికే విచారణ జరుపుతున్నది. మహిళా సంస్థ తరఫున ఓ పిటిషన్ దాఖలైంది. ఈ కేసులో దోషులకు శిక్ష తగ్గించడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. 2002 గోద్రా అల్లర్ల సమయంలో బిల్కిస్ బానో వయసు 21 సంవత్సరాలు.అప్పటికే ఐదు నెలల గర్భవతి కాగా.. అల్లర్ల సమయంలో పారిపోతున్న సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరుగడంతో పాటు ఆమె కుటుంబంలోని ఏడుగురు హత్యకు గురయ్యారు. మృతుల్లో బిల్కిస్ బానో మూడేళ్ల కూతురు సైతం ఉన్నది. ఈ కేసులో 11 మంది నిందితులకు జీవితఖైదు ఖరారు కాగా.. ఈ ఏడాది ఆగస్టు 15న నిందితులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసింది.అంతకు ముందు గోద్రా సబ్ జైలులో నిందితులు 15 సంవత్సరాలకుపైగా శిక్ష అనుభవించారు. అయితే, బిల్కిస్ బానో కేసు నిందితులను విడుదల చేయడంపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే.

# ప్రజా సమస్యల కంటే.. రాజకీయ పోరాటం ఎక్కువైంది

### -షర్మిల పాదయాత్ర అడ్డుకోవడం సరికాదు: జగ్గారెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల పాదయాత్ర పై కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ప్రజా సమస్యల కంటే.. రాజకీయ పోరాటం ఎక్కువైందని, ఎవరైనా స్వేచ్ఛగా పోరాటం చేసే హక్కు ఉందని, షర్మిల పాదయాత్ర అడ్డుకోవడం సరికాదని అన్నారు. షర్మిలపై దాడి.. అరెస్ట్ ఖండిస్తున్నామన్నారు. బీజేపీ (ఃఏఖ), టీఆర్ఎస్ (ఞఖీ), షర్మిల వ్యవహారం అంతా రాజకీయ డ్రామాగా అభివర్ణించారు. షర్మిల రాజకీయం వెనక ఉన్నది ఎవరు?.. టీఆర్ఎస్‌కు ఉపయోగ పడేలా చేస్తున్నారా? లేక బీజేపీకి ఉపయోగ పడేలా చేస్తున్నారా? అనే చర్చ జరుగుతోందని, తెలంగాణలో కన్ఫ్యూజ్ రాజకీయం నడుస్తుందని అన్నారు. ఇప్పుడు పాదయాత్రలు చేయడం ఫ్యాషన్ అయ్యిందని, వ్యక్తిగా ఇమేజ్ పెంచుకునే పనిలోనే ఉన్నారని, సమస్యలపై చేయడం లేదని విమర్శించారు. బండి సంజయ్ సమస్యల గురించి మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. అందరూ కలిసి కాంగ్రెస్ ఓటు బ్యాంకు చీల్చాలని కుట్ర చేస్తున్నారని, టీఆర్ఎస్‌కు అనుకూలించే రాజకీయం చేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు.

# బౌద్ధ నగర్ డివిజన్ లో రోడ్లపై పారుతున్న డ్రైనేజీ మురుగు నీరు



హైదరాబాద్ డిసెంబర్ 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సికింద్రాబాద్ లోని బౌద్ధ నగర్ డివిజన్, పార్సీ గుట్ట ,న్యూ అశోక్ నగర్ నాలా పరిసర యదా రాజ తదా ప్రజ లా కొన సాగు తుందని సుప్రీం సేవ సొసైటి ఫౌండర్ బొమ్మ నరేంద్ర ఆరోపించారు. 15 రోజులకు ఒకసారి డ్రైనేజీ మురుగు నీరు ప్రవాహం రోడ్ల పైకి వస్తుండటం తో ప్రజలు అనేక ఇబ్బందులకు లోనవుతున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. 2004 నుంచి ఇదే లొల్లి, డ్రైనేజీ వ్యవస్థ మార్చిన అదే తీరు, కాలువలో చెత్తతో మురుగు నీరు పోక, చెత్త పేరుకొని కంప్లైంట్ యిచ్చిన సంబందించిన శ్రీనివాస్ నగర్ అధికారులు చేస్తామని చెప్పుడు, మళ్లి మరిచి పోవడం జరుగుతున్దన్ని పేర్కొన్నారు. కాలువలోని చెత్తను 15రోజుల ఒకసారి తీయాలి, డ్రైనేజీ లైన్స్ పుల్ ప్రూ చేయాలి, స్వీపింగ్ వాల్లు పెద్ద రోడ్డు ఊడవడం, గల్లి లలో రారు, డ్రైనేజీ కంప్లైంట్ యిచ్చిన 5రోజులకు రారు, మొదలే సున్నం చెరువు ఇలాకా చుట్టూ వేలలో ఇండ్లు, అందరూ ఓటర్లే, సంవత్సరం లో 3నెలలు వర్షాలతో ఈ ప్రాంతం జనజీవనం అతలాకుతలం అవుతుందని తెలిపారు.

# ఏపి బిసి మహిళా ప్రధాన కార్యదర్శిగా రెడ్డి కృష్ణవేణి



హైదరాబాద్ డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ మహిళా ప్రధాన కార్యదర్శిగా అనంత పురం జిల్లా దురంపేట్ కు చెందిన రెడ్డి కృష్ణవేణి నియమితులైనారు. ఈ మేరకు బిసి భవన్ లో జరిగిన కార్యక్రమం లో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్య సభ సబ్యులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్బంగా కృష్ణయ్య మాట్లాడుతూ చట్ట సబల్లో బిసి బిల్లు పెట్టడానికి,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము లో బిసిల అబ్యున్నతికి పాటుపడాలన్నారు. అనంతరం కృష్ణవేణి మాట్లాడుతూ రాష్ట్రము లో ముఖ్యంగా మహిళల్లో రాజకీయ చైతన్యం తేవడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై గల నమ్మకం తో తనకు ఈ పదవి భాధ్యతలు అప్ప గించిన ఆర్.కృష్ణయ్య కు ,అన్నుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వరప్రసాద్ ,రాజేందర్, నీలా వెంకటేష్ అనంతయ్య, అంజి , తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తికావాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



సంగారెడ్డి, డిసెంబర్ 01(నేటి నిజం ప్రతినిధి): జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాల పురోగతి పై కలెక్టర్ సంబంధిత అధికారులు ,కాంట్రాక్టర్లతో సమీక్షించారు. సైట్ వారీగా ఇళ్ల పురోగతిని,జాప్యానికి గల కారణాలను, ఏ ఏ దశలలో ఉన్నవి, ఎప్పటి వరకు పూర్తి చేసి ఇస్తారు, తదితర విషయాలను ఆరా తీశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను చేపట్టిందన్నారు. ఇండ్లను త్వరిత గతిన పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాల్సి ఉందన్నారు.నిర్మాణాలు పూర్తయిన ఇండ్లన్నింటికి ఇంఫ్రా పనులు పూర్తిచేసి డిసెంబర్ నెలాఖరులోగా, మిగిలినవి జనవరి మొదటి వారం లోగా అందజేయాలన్నారు. కాంట్రాక్టర్లు సకాలంలో నిర్మాణ పనులను పూర్తిచేయాలన్నారు. అక్టోబర్ వరకు సమర్పించిన బిల్లుల చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. తదుపరి జరిగిన పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు జరిగేలా చూస్తామని తెలిపారు. ఎలాంటి పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలో గా వేగవంతంగా నాణ్యతతో పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఆయా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ అధికారులు ఇళ్ల నిర్మాణాల పూర్తిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కాంట్రాక్టర్లచే త్వరితగతిన పనులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, పంచాయతీరాజ్ ఈ ఈ జగదీశ్వర్, పబ్లిక్ హెల్త్ ఈ ఈ వీర ప్రతాప్, ఆర్ అండ్ బి డిఈ రవీందర్, ఆయా శాఖల డీఈలు, రెవిన్యూ డివిజనల్ అధికారులు నగేష్, రమేష్ బాబు, అంబాదాస్, కాంట్రాక్టర్లు , తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దడానికియువత ఏకం కావాలి: శ్రీ జి. కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, డిసెంబర్ 1: సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కింద ఆధ్యాత్మిక నాయకుల సమావేశాన్ని నిర్వహించింది, ఇందులో 26 ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో మార్గనిర్దేశం చేయడానికి పాల్గొనడానికి ఆధ్యాత్మిక నాయకులను ప్రోత్సహించారు.

ఈ సమావేశానికి సాంస్కృతిక, పర్యాటక ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖల మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి అధ్యక్షత వహించారు. పార్లమెంటరీ వ్యవహారాలు, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్ , సాంస్కృతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ గోవింద్ మోహన్ , ఆధ్యాత్మిక సంస్థల అగ్రనేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా శ్రీ జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, " అకాం కింద 28 రాష్ట్రాలు, 9 కేంద్ర పాలిత ప్రాంతాలు, 150కి పైగా దేశాల్లో లక్షకు పైగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

స్వాతంత్ర్యానంతరం భారతదేశానికి ఇది ఒక పెద్ద విజయం. అకామ్ అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు, ఇది 130 కోట్ల మంది భారతీయుల కార్యక్రమం" అని అన్నారు. భారతదేశంలో యువ జనాభా ఎక్కువగా ఉందని, మతం, ప్రాంతం, భాషకు అతీతంగా అందరూ కలిసి భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా శ్రీ అర్జున్ రామ్ మేఘ్ వాల్ మాట్లాడుతూ, "భారత దేశ అభివృద్ధికి మానవీయ కోణం ఉండాలని, ఇది ఆధ్యాత్మిక గురువుల మార్గ దర్శకత్వంలో మాత్రమే సాధ్య మవుతుందని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చెప్పారని" గుర్తు చేశారు.

స్వామి వివేకానంద, స్వామి దయానంద్ లను ఉదాహరణగా పేర్కొంటూ, "స్వాతంత్ర్య పోరాటంలో ఆధ్యాత్మిక నాయకులు కూడా ముఖ్యమైన పాత్ర పోషించారు.

భారతదేశ ప్రధాన విలువ ఆధ్యాత్మికత" అని అన్నారు. ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందని, అప్పుడే అభివృద్ధి చెందిన భారతదేశం కల నెరవేరుతుందని ఆయన అన్నారు.

ఈ సదస్సులో ఉత్తరాఖండ్ లోని పరమనికేతన్ ఆశ్రమ అధ్యక్షుడు పూజ్య స్వామి చిదానంద్ సరస్వతి , హరిద్వార్ లోని గాయత్రి తీర్థ్ శాంతికుంజ్ అధిపతి డాక్టర్ ప్రణవ్ పాండ్యా; పూరీలోని క్రియా యోగా టీచింగ్ అండ్ మెడిటేషన్ సెంటర్ కు చెందిన స్వామి యోగేశ్వరానంద్ ప్రసంగించారు.

ప్రగతిశీల స్వతంత్ర భారతదేశ 75 సంవత్సరాలను స్మరించుకుంటూ 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ (అకాం)' వేడుకలు జరుగుతున్నాయి. దేశాభివృద్ధికి, దాని పరిణామాత్మక ప్రయాణంలో కీలక పాత్ర పోషించిన భారత ప్రజలకు ఇది అంకితం. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కు సంబంధించి సాంస్కృతిక గర్వకారణం అనే ఇతివృత్తంతో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది.






# రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం : ఎమ్మెల్యే వనమా



ఖమ్మం డిసెంబర్ 01 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );లక్ష్మీదేవి పల్లి మండలం హేమచంద్రపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కొత్తగూడెం ఎమ్మెల్యే శ్రీ వనమా వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ రైతుల పక్షపాతి మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని, రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ యొక్క సమావేశం లో ఎంపిపి శ్రీమతి బుఖ్య సోనా,సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఎమ్మార్వో నాగరాజు ఏడి కరుణశ్రీ, ఎంపీటీసీ మూర్తి, సర్పంచ్ బండ వెంకటేశ్వర్లు, కవిత, బలరాం,రైతు సమన్వయ కమిటీ సభ్యులు కృష్ణార్జున రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోటి వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ నాయకులు పాపారావు, ఐక్య సత్యనారాయణ, బాలకృష్ణ, చిన్న, సురేష్, విజయ్ మరియు స్థానిక టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పనితనం లేని గులాబీ తోటలో 'కవిత'లకు కొదవ లేదు'

హైదరాబాద్ డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );గతంలో రాజకీయ పరిణామాలు నేతలు చేసే మాటలతోనూ.. మీడియా వద్ద ప్రస్తావించిన అంశాలతో మారుతూ ఉండేవి. ఇప్పుడు అలాంటిదేమీ లేదు. పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. తాము పెట్టుకున్న రాతగాళ్లు తమ మెదడుకు పని పెట్టి..ఎప్పుడేం పోస్టు చేస్తే బాగుంటుందన్న సూచనతో పాటు.. అందుకు తగ్గట్లుగా పోస్టులు పెట్టి వాతావరణాన్ని వేడెక్కించటం ఇప్పుడో అలవాటుగా మారింది.బుధవారం ఉదయం ఎమ్మెల్సీ కవిత ట్విటర్ ఖాతా నుంచి తాము వదిలిన "బాణం".. తానా అంటే తందానా అంటున్న "తామర పువ్వులు"అంటూ కవిత తన ట్వీట్ తో షర్మిలను కెలికేశారు. షర్మిల ఒక్కరే కాదని.. ఆమె వెనుకుండి కథ నడిపిస్తున్నది బీజేపీ అన్న భావన వచ్చేలా ఆమె ట్వీట్ ఉంది. దీనికి ప్రతిగా షర్మిల రెట్టించిన ఉత్సాహంగా ట్వీట్ చేసి.. తమలపాకుతో ఒకటిస్తే.. తలుపుచెక్కతో బదులిస్తా అన్న చందంగా ట్వీట్ తో షాకిచ్చారు.ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి ఎవరైనా ఏమైనా అనేందుకు చాలామందికి ధైర్యం చాలదు. దీనికి కారనం.. ఆమె ముఖ్యమంత్రి కేసీఆర్ ముద్దుల తనయ కావటంతో పాటు.. ఆమె మహిళ కావటంతో లేనిపోని తలనొప్పులు ఎందుకన్నట్లుగా చాలామంది రియాక్టు కాకుండా మౌనంగా ఉంటారు. అప్పుడప్పుడు టీపీసీసీ చీఫ్ రేవంత్ మాత్రం కాస్తంత ఘాటుగా విమర్శలు చేస్తారు తప్పించి.. మిగిలిన వారెవరూ ఆ సాహసం చేయరు.అయితే.. షర్మిలకు ఆ ఇబ్బందులులేకపోవటం.. తనను ఉద్దేశించి అంత మాట అన్న కవితకు ధీటుగా ఆమె రియాక్టు అవుతూ.. "పాదయాత్రలు చేసింది లేదు.. ప్రజల సమస్యలు చూసింది లేదు.. ఇచ్చిన హామీల అమలు లేదు.. పదవులే కానీ పనితనం లేని గులాబీ తోటలో 'కవిత'లకు కొదవ లేదు" అంటూ ఒక రేంజ్ లో విరుచుకుపడ్డారు. తన ఉద్యమాల బ్యాక్‌గ్రౌండ్ ను ఇప్పటివరకు టచ్ చేయని వారికి భిన్నంగా.. పాదయాత్రలు చేయలేదు.. పనితనం లేదన్న మాటతో పాటు టీఆర్ఎస్ పార్టీని గులాబీ తోటలా.. కవితను కవితలు చెప్పేవారిగా అభివర్ణించిన తీరు ఆమెకు షాకిచ్చేలా మారిందంటున్నారు.

ఇప్పటివరకు తాము చెలరేగిపోవటం.. ఎదుటి వారు మౌనంగా ఉండటం ఒక అలవాటుగా ఉన్న దానికి భిన్నంగా.. మాటకు మాట అన్నట్లు షర్మిల చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. కవితను ఇంత సింపుల్ గా.. సూటిగా ఎవరూ అనకపోవటంతో కూడా అందరిని ఆ ట్వీట్ మీద చూపు పడేలా చేసిందంటున్నారు.ఈ ట్వీట్ తో కవితను కూడా అనొచ్చు.. ఎలా టార్గెట్ చేయొచ్చు? అన్న దానికి ప్రతిరూపంగాషర్మిల ట్వీట్లు నిలిచాయని చెబుతున్నారు. షర్మిల ట్వీట్ కవితకు ఇబ్బందిగా మారిందన్న మాట వినిపిస్తోంది. మరికొందరు అయితే.. తొందరపడి కెలికి మరీ సమస్యల్ని కవిత కొని తెచ్చుకున్నారన్న మాట వినిపిస్తోంది. చూస్తుంటే.. రానున్న రోజుల్లో ట్వీట్ల వార్ మరింత ముదిరేదే తప్పించి తగ్గేది మాత్రం కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**- సీఎం కేసీఆర్ పేద వాడి సొంతింటి కల నెరవేరుస్తున్నారు - జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి**



సంగారెడ్డి, డిసెంబర్ 1: (నేటినిజం ప్రతినిధి): నిరుపేదల సంక్షేమవే ప్రధాన ద్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కంది మండలం కాశీపూర్ శివారులో, సంగారెడ్డి మండలం ఫసల్వాది శివారులో నిర్మించిన 425 రెండు పడక గదుల ఇండ్లను జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, జిల్లా కలెక్టర్ శరత్ లు ప్రారంభించి, లబ్ధిదారులచే గృహప్రవేశాలు చేయించారు. లబ్ధిదారులకు పండ్లు, సీటు, తాంబూలంతో ఇంటి పట్టా సర్టిఫికెట్లను అందజేశారు. కంది మండలం కాశీపూర్ శివారులో రూ.6 కోట్లతో 4 బ్లాక్ లలో నిర్మించిన 96 ఇండ్లను కాశీపూర్,ఏర్దనూర్, కంది ,ఉత్తరపల్లి గ్రామాల లబ్ధిదారులకు అందజేశారు. సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామ శివారులో సుమారు రూ. 20 కోట్ల తో నిర్మించిన 329 రెండు పడక గదుల ఇండ్లను కులగూర్, సంగారెడ్డి ,ఫసల్వాది గ్రామాల లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ, పార్టీలకు, కుల, మత, వర్గాల కతీతంగా ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందిస్తున్నదని అన్నారు. ప్రతి మనిషికి కూడు, గుడ్డ, నీడ అందాలన్న దృఢ సంకల్పంతో సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తున్నారని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఆశాభావంతో చూస్తున్న లబ్ధిదారులకు సొంతింటి కల ఆశ నెరవేరిందన్నారు. ఇండ్లు పొందిన లబ్ధిదారులు అందరూ ఐక్యంగా ఉండి ఇతరులకు స్ఫూర్తిగా ఆదర్శంగా ఉండాలని సూచించారు.

రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ తోనే పేదవాళ్ల సొంతింటి కల నెరవేరిందన్నారు. ఒకేసారి ఇంత మందికి సొంత ఇల్లు రావడం సంతోషంగా ఉందన్నారు. ఆత్మ గౌరవానికి ప్రతికగా ప్రతి పేదవాడికి ఒక ఇల్లు ఉండాలన్న ఆశయంతో అందుకు అనుగుణంగా రెండు పడక గదుల ఇండ్లు నిర్మిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా అన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రమన్నారు. అన్ని రంగాల్లో దేశంలో ముందంజలో ఉందన్నారు. మిషన్ భగీరథ దేశానికి, ప్రపంచానికి ఆదర్శమని వక్కాణించారు. అన్ని కుటుంబాలు జట్టుగా ఉండి కాలనీని ఆదర్శంగా మార్చాలన్నారు. రెండు పడక గదుల ఇండ్ల కాలనీ శానిటేషన్ ,తదితరాలన్నీ ఆ గ్రామ సర్పంచుల బాధ్యతని తెలిపారు. త్వరలో సొంత ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కొరకు మూడు లక్షల రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం యోచిస్తుందని తెలిపారు. ఇండ్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తదుపరి దశలో మిగతా వాళ్ళకి వస్తాయని తెలిపారు.

శాసనమండలి సభ్యులు యాదవ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద వాడు గౌరవంగా బ్రతికేలా అన్ని వసతులతో ఇంటిని అందించాలన్న లక్ష్యంతో సీఎం రెండు పడకల గదుల ఇండ్లు నిర్మించి గూడు కల్పిస్తున్నారన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల వారు బాగుండాలని, పేద బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ఆర్థిక సమానత్వం కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ సొంతింటి కల అందరికీ ఉంటుందని, దానిని నెరవేర్చుకోవడం కొందరికే సాధ్యమైతే, తెలంగాణ ప్రభుత్వం పేదవాడి సొంతింటి కలను నెరవేర్చిందన్నారు. లబ్ధిదారులందరికీ శుభాభినందనలు తెలిపారు. వారందరికీ మున్ముందు బాగుండాలని,మంచి జరగాలని కోరారు. లబ్ధిదారులు తమకు ఇచ్చిన ఇంట్లో ఉండాలని, తాళం వేయరాదన్నారు. అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆయా ఇండ్ల కాలనీలో ఏ అవసరాలు ఉన్న సమస్యలున్న తమ దృష్టికి తేవాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా లాటరీ ద్వారా చేయడం జరిగిందన్నారు. అన్ని కుటుంబాలు ఐక్యంగా ఉండి కాలనీవి ఆదర్శంగా మార్చాలని కోరారు. అనర్హులు ఎవరైనా ఉంటే చెప్పాలని, మరోసారి విచారణ చేసి అర్హులు అయితేనే ఇస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ లతా, సి డి సి చైర్మన్ బుచ్చిరెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ మాణిక్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, ఎంపీపీలు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి,ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, సంగారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు, హౌసింగ్ నోడల్ ఆఫీసర్ తుమ్మ ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్,డి ఈ రవీందర్, ఏఈలు శశాంక్, కాంట్రాక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంఎంఆర్‌లో సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్ (ఎస్‌డిజి) లక్ష్యాన్ని సాధించిన 8 రాష్ట్రాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 1: దేశం మరో కొత్త మైలురాయిని అందుకుంది. దేశంలో ప్రసూతి మరణాల నిష్పత్తి (ఎంఎంఆర్) గణనీయంగా తగ్గింది. ఈ విజయానికి దేశాన్ని అభినందిస్తూ కేంద్ర ఆరోగ్య ఢ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ప్రసూతి మరణాల నిష్పత్తి (ఎంఎంఆర్)ని సమర్ధవంతంగా తగ్గించడంలో అద్భుతమైన పురోగతిని ప్రశంసించారు. ఓ ట్వీట్‌లో ఆ విషయాన్ని పేర్కొన్నారు:

ప్రసూతి మరణాల నిష్పత్తి 2014-16లో ప్రతి లక్ష సజీవ జననాలకు 130 ఉండగా 2018-20లో అది గణనీయంగా 97కి తగ్గింది. నాణ్యమైన ప్రసూతి మరియు పునరుత్పత్తి సంరక్షణను నిర్ధారించడానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపట్టిన వివిధ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు ఎంఎంఆర్‌ని తగ్గించడంలో అద్భుతంగా సహాయపడ్డాయి.

రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జిఐ) ఎంఎంఆర్‌పై విడుదల చేసిన ప్రత్యేక బులెటిన్ ప్రకారం భారతదేశ ప్రసూతి మరణాల నిష్పత్తి (ఎంఎంఆర్) 6 పాయింట్లతో అద్భుతంగా మెరుగుపడింది. ఇప్పుడు అది లక్ష సజీవ జననాలకు 97కు చేరుకుంది. ప్రసూతి మరణాల నిష్పత్తి (ఎంఎంఆర్) అనేది 100,000 సజీవ జననాలకు ఒక నిర్దిష్ట వ్యవధిలో ప్రసూతి మరణాల సంఖ్యగా నిర్వచించబడింది.

నమూనా నమోదు వ్యవస్థ (ఎస్‌ఆర్‌ఎస్) నుండి పొందిన గణాంకాల ప్రకారం: 2014-2016లో 130, 2015-17లో 122, 2016-18లో 113, 2017-19లో 103 మరియు ఈ కింద చూపిన విధంగా 2018-20లో 97గా నమోదయింది.

దీనిని సాధించడం ద్వారా భారతదేశం లక్ష సజీవ జననాల్లో 100 కంటే తక్కువ ఎంఎంఆర్‌ను సాధించాలన్నజాతీయ ఆరోగ్య విధానం (ఎన్‌హెచ్‌పి) లక్ష్యాన్ని చేరుకుంది. 2030 నాటికి 70కంటే తక్కువ ఎంఎంఆర్ సాధించాలన్న ఎస్‌డిజి లక్ష్యాన్ని సాధించడానికి సరైన మార్గంలో ఉంది.

సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్ (ఎస్‌డిజి) లక్ష్యాన్ని సాధించిన రాష్ట్రాల సంఖ్య ఆరు నుండి ఎనిమిదికి పెరిగింది. ఇందులో కేరళ (19)తో అగ్రస్థానంలో ఉండగా తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర (33), తెలంగాణ (43) ఆంధ్రప్రదేశ్ (45), తమిళనాడు (54), జార్ఖండ్ (56), గుజరాత్ (57) మరియు కర్ణాటక (69) ఉన్నాయి.

2014 నుండి, జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద అందుబాటులో ఉండే నాణ్యమైన మాతా మరియు నవజాత ఆరోగ్య సేవలను అందించడానికి మరియు నివారించగల ప్రసూతి మరణాలను తగ్గించడానికి భారత దేశం ఒక సమగ్ర ప్రయత్నం చేసింది. జాతీయ ఆరోగ్య మిషన్ ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి ప్రత్యేకించి పేర్కొన్న ఎంఎంఆర్ లక్ష్యాలను సాధించడానికి ప్రసూతి ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి గణనీయమైన పెట్టుబడులు పెట్టింది. "జననీ శిశు సురక్ష కార్యక్రమం" మరియు "జననీ సురక్ష యోజన" వంటి ప్రభుత్వ పథకాలు సవరించబడ్డాయి. సురక్షిత్ మాతృత్వ ఆశ్వాసన్ (సుమన్) వంటి మరింత భరోసా మరియు గౌరవప్రదమైన సేవా కార్యక్రమాలకు అప్‌గ్రేడ్ చేయబడ్డాయి.

# ఐఎంఓ వ్యూహాత్మక ప్రణాళికలో డిజిటైజేషన్ ను చేర్చాలన్న యూఏఈ ప్రతిపాదనకు భారత్ మద్దతు




న్యూఢిల్లీ, డిసెంబర్ 1: లండన్‌లో జరుగుతున్న కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్ (ఐఎంఓ) 128వ సెషన్‌లో పోర్ట్స్, షిప్పింగ్, వాటర్‌వేస్ మంత్రిత్వ శాఖ (ఎంఓపిఎస్‌డబ్ల్యూ) సెక్రటరీ డాక్టర్ సంజీవ్ రంజన్ మాట్లాడుతూ, డిజిటలైజేషన్ అంశాన్ని చేర్చాలనే యూఏఈ ప్రతిపాదనకు భారతదేశం మద్దతు ఇస్తుందని, తదుపరి వ్యూహాత్మక ప్రణాళిక అలాగే డిజిటలైజేషన్ చొరవలో భాగంగా మారిటైమ్ సింగిల్ విండో సిస్టమ్‌ను స్వీకరించడాన్నీ భారత్ సమర్థిస్తుందని అన్నారు. ఎందుకంటే ఇది మెరిటైం పరిశ్రమలో ఎదుర్కొంటున్న నియంత్రణ అడ్డంకులను పరిష్కరించడంలో సహాయపడుతుందని, డిజిటైజేషన్ కోసం నిర్ధారిత కాలపరిమితితో కూడిన కార్యాచరణలు ఐఎంఓ వ్యూహాత్మక దిశలలో భాగంగా ఉండాలని చెప్పారు.

డాక్టర్ సంజీవ్ రంజన్, కాప్ 27లో భారతదేశం ప్రకటనపై మరింత స్పష్టం చేశారు. మానవాళికి సురక్షితమైన ప్రపంచం లోకి వెళ్లడం అనేది మన మార్గదర్శక సూత్రంగా వాతావరణ న్యాయంతో సమానత్వంతో చేపట్టాల్సిన ఉమ్మడి ప్రయాణం అని అన్నారు. ఇందుకోసం డీకార్బొనైజేషన్ మరియు నిధులనుసమకూర్చడం అన్నది ప్రత్యేక వ్యూహాత్మక దిశగా వెళ్లాల్సి ఉంటుందని అయన తెలిపారు.

'ఎవరినీ మినహాయించ కూడదు' అనే భావనతో సహా 'సామర్థ్యం-నిర్మాణ దశాబ్దం 2021-2030' వ్యూహంపై యూఏఈ ప్రతిపాదనను భారతదేశం అభినందిస్తుంది. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు సహాయం చేయడానికి సాంకేతిక సహకార కమిటీ పని ద్వారా ఐఎంఓతో అందుబాటులో ఉన్న ఆర్థిక , సాంకేతిక వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి భారతదేశం ఈ అంశాన్ని కీలకమైనదిగా పరిగణిస్తుంది' అని డాక్టర్ సంజీవ్ రంజాన్ తెలిపారు.

భద్రత, పర్యావరణ పరిరక్షణను పెంపొందించడం, సైబర్ సెక్యూరిటీ రిస్క్‌లను నియంత్రించడం – డిజిటల్ విప్లవాన్ని షిప్పింగ్ స్వీకరించగలదని నిర్ధారించడానికి ఐఎంఓ పని చేస్తోంది. షిప్పింగ్, పోర్టులు, లాజిస్టిక్స్ నుండి సంబంధిత వాటాదారులందరి మధ్య సహకారం, షిప్పింగ్ డిజిటలైజేషన్‌ను నడపడానికి, దాని సామర్థ్యాన్ని స్థిరత్వాన్ని మెరుగుపరచడానికి తద్వారా వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి ఆర్థిక శ్రేయస్సును పెంపొందించడానికి చాలా ముఖ్యమైనది.

# సుస్థిర వ్యర్థ నిర్వహణపై అంతర్జాతీయ సదస్సు.. మంత్రి పెద్దిరెడ్డి




తిరుపతి , డిసెంబర్ 1: సుస్థిర వ్యర్థాల నిర్వహణపై ఎస్వీ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించడం జరిగిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? సుమారు 51 దేశాల నుండి హాజరైన ప్రతినిధులు వ్యర్థాల నిర్వహణపై సుదీర్ఘంగా చర్చ ప్రకృతి పట్ల మానవాళి అమర్యాదతో ప్రవర్తించడంతో ఇప్పుడు భూతాపం, వరదలు, తుఫాన్ లు లాంటి విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్నామన్నారు. మంచి ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన జీవితం కోసం ఒక మంచి స్వచ్ఛమైన వాతావరణం అవసరమన్నారు. సుస్థిర అభివృద్ధి సాధించాలంటే వ్యర్థాల నిర్వహణకు ముఖ్యం వ్యర్థ నిర్వహణ ఒక బరువు గల బాధ్యతగా కాకుండా ఒక అవకాశంలా చూడాలన్నారు. తద్వారా అనేక మందికి ఉపాధి లభించడంతో పాటుగా గ్రీన్ హౌజ్ గ్యాస్ లను తగ్గించవచ్చున్నారు. స్వీయ సుస్థిర వ్యర్థ నిర్వహణ మాత్రమే ఇందుకు పరిష్కారమన్నారు.

ఏపీలో 123 మున్సిపల్ కార్పొరేషన్ లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు ఉన్నాయన్నారు. ఇందులో సుమారు 1.49 కోట్ల పట్టణ జనాభా, 44.57 లక్షల గృహాలున్నాయన్నారు. క్లీన్ ఆంధ్ర మిషన్ (క్లాప్) ద్వారా వ్యర్థ రహిత నగరాలుగా వీటిని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నడుం బిగించారన్నారు. ఇందుకోసం 3648 హైడ్రాలిక్ గార్బేజ్ టిప్పర్లు, డీజల్ అండ్ ఎలెక్ట్రిక్ ఆటోలు, 24 వేల రిక్షాలు అందించామన్నారు. వీటి ద్వారా సుమారుగా రోజుకు 7వేల టన్నుల వ్యర్థాలను తరలిస్తున్నామన్నారు. ఇవేకాక 2.43 లక్షల టాయిలెట్స్, 623 పబ్లిక్ టాయిలెట్స్, 795 కమ్యూనిటీ టాయిలెట్స్ ఏర్పాటు చేశామన్నారు. వీటన్నింటి ద్వారా క్లాప్ సుమారుగా 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పించిందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 48 మురుగునీటి శుద్ధి కర్మాగారాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మరో 59 నిర్మాణ దశలో ఉండగా, అదనంగా 206 టెండర్ దశలో ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చొరవతో రాష్ట్రంలో 40లక్షల గృహాలకు 1.20 కోట్ల చెత్త బుట్టలు అందించామని తెలిపారు. త్వరలోనే గ్రామీణ ప్రాంతాల్లో కూడా సుమారు 2 కోట్ల చెత్త బుట్టలు అందించేందుకు రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. వ్యర్థాల నుండి విద్యుత్ ప్రాజెక్ట్ ద్వారా సుమారు రోజుకు 2400 టన్నుల వ్యర్థం నుండి 30 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. వ్యర్థాల నిర్వహణ పై ప్రజల్లో అవగాహన పెరగాలి, చైతన్యం రావాలన్నారు. తద్వారా మరింత మంచి వాతావరణం నెలకొంటుందన్నారు.

# పాఠ్యప్రణాళికలో భారతీయ ప్రమాణాలను ప్రవేశపెట్టేందుకు దేశంలోని ఆరు అగ్ర ఇంజినీరింగ్ సంస్థలతో అవగాహనా ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1: తమ పాఠ్యప్రణాళికలో భారతీయ ప్రమాణాలను పొందుపరిచేందుకు భారతదేశానికి చెందిన ఆరు అగ్ర ఇంజినీరింగ్ విద్యా సంస్థలతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్-భారతీయ ప్రమాణాల విభాగం) అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసింది. విద్యారంగంలో చురుకైన భాగస్వామ్యాన్ని పొందేందుకై ప్రముఖ సంస్థలతో బిఐఎస్ పరస్పర చర్యలను సంస్థాగతం చేసే దిశగా చేపట్టిన చొరవ ఇది.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బిహెచ్‌యు, మాలవియా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జైపూర్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇండోర్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాట్నా, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుచ్చిలలో బిఐఎస్ స్టాండర్డైజేషన్ చైర్ ప్రొఫెసర్‌ను ఏర్పాటు చేసేందుకు 28 నవంబర్ 2022న ఈ అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

ఈ ఏర్పాటు ఆయా సంస్థలలో సైన్స్ క్షేత్రం, వివిధ శాస్త్రాలలో బోధన, పరిశోధన ఢ అభివృద్ధిలో నైపుణ్యాన్ని, నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుంది.

## ఎల్లో మీడియా అసత్య ప్రచారాలు మానుకోవాలి : మంత్రి జయరాం



అమరావతి: డిసెంబర్ 1: ఎల్లో మీడియా అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం హెచ్చరించారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం మంత్రి క్యాంప్ కార్యాలయం నందు మంత్రి జయరాం మాట్లాడుతూ.. టీడీపీ అసత్య ప్రచారాలు చేయడం, కొన్ని చానల్లో ప్రసారమవుతున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని తెలిపారు. తమ కుటుంబం గత కొన్ని సంవత్సరాల నుంచి సర్పంచు, జెడ్పి, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రస్తుతం కార్మిక శాఖ మంత్రిగా పని చేస్తున్నానని తెలిపారు. తమ కుటుంబం 100 ఎకరాల ఆసామిగా జీవనం సాగిస్తున్నామని, ఆస్పరి మండలంలో కేవలం 52 లక్షలు విలువ చేసే భూమిని తమ కుటుంబం కొనుగోలు చేసింది వాస్తవమని తెలిపారు. ఐటీ అధికారులు తమ కుటుంబానికి ఎలాంటి నోటీసులు అందలేదని, పొలం కొనుగోలు బినామీలు కాదని తమ కుటుంబ సభ్యులనే తెలిపారు. 100 ఎకరాలు ఆసామి భూమి కొనుగోలు చేయడం తప్ప అని తెలిపారు, రిజిస్టర్ కార్యాలయంలో భూముల కొనుగోలు విషయంలో పూర్తిగా తెలుసుకొని కొనుగోలు చేశామని తెలిపారు.

## వైద్య, ఆరోగ్య శాఖపై సీఎం జగన్ సమీక్ష



అమరావతి: డిసెంబర్ 1: : వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి విడదల రజిని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, ఆర్థిక శాఖ కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జీఎస్ నవీన్ కుమార్, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ జె నివాస్, ఆరోగ్యశ్రీ సీఈఓ ఎంఎన్ హరీంద్రప్రసాద్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ డి మురళీధర్ రెడ్డి, ఏపీవీవీపీ కమిషనర్ వీ.వినోద్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ (డ్రగ్స్) రవి శంకర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు

## కలెక్టర్ సార్..ఈ కష్టంలో మీ ఇష్టం కనపడుతుంది..
### -స్వంత ఇంటికన్నా శ్రద్ధగా చూస్తూ...!!



మానుకోట కలెక్టరేట్ ను చూసినప్పుడల్లా జిల్లాను ప్రసాదించిన ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు త్వరితగతిన, సుందరంగా నిర్మాణం పూర్తిచేయడం కోసం శ్రమించిన కలెక్టర్ శశాంక పేరు కూడా కలకాలం గుర్తుండిపోతుంది..

నిరంతర పరిశీలన.. నిత్యం అధికారులతో సమాలోచన..సరికొత్త హంగుల సమీకరణ.. ఇదే..సక్సెస్ పార్ములా..!!

మహబూబాబాద్ ఐడిఓఎస్ పనుల్లో అనువణువునా తనదైన ముద్రవేస్తున్న జిల్లాకలెక్టర్ శశాంక.. ముఖ్యమంత్రి కేసీఆర్ కు జిల్లా ప్రజల దన్యవాదాలు.. మహబూబాబాద్ జిల్లాకలెక్టర్ శశాంక ప్రత్యేక చొరువకు పలువురి ప్రశంసలు.. అత్యంత సుందరంగా త్వరలోనే ప్రారంబానికి ముస్తాబవుతున్న మహబూబాబాద్ జిల్లా సమీకృత జిల్లాఅధికారుల కాంప్లెక్స్ భవనసముదాయం.

## వైభవంగా శ్రీవారి మెట్లోత్సవం..

తిరుపతి , డిసెంబర్ 1: ధర్మమార్గంలో నడుస్తూ జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ భగవంతుడిని చేరుకోవడమే మెట్లోత్సవం అంతరార్థమని దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి పి.ఆర్.ఆనందతీర్థాచార్య అన్నారు. టిటిడి దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం గురువారం తెల్లవారుజామున తిరుపతిలోని అలిపిరి పాదాలమండపం వద్ద వైభవంగా జరిగింది. ముందుగా మెట్లపూజ నిర్వహించి మెట్లోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి పి.ఆర్.ఆనందతీర్థాచార్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ రంగాల్లో వృద్ధి చెందుతూ ఉన్నతికి చేరుకోవాలన్నారు. శక్తివంచన లేకుండా భక్తితో ప్రయత్నిస్తే భగవంతుని అనుగ్రహం తప్పక కలుగుతుందన్నారు. బ్రహ్మముహూర్తంలో కాలినడకన మెట్లను అధిరోహించి తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలమన్నారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భజన మండళ్ల సభ్యులు సాంప్రదాయ భజనలు చేసుకుంటూ సప్తగిరులను అధిరోహిస్తున్నట్టు చెప్పారు. భజన మండళ్ల సభ్యులకు టిటిడి మూడో సత్రం ప్రాంగణంలో ధార్మిక శిక్షణ, హరిదాస కీర్తనల్లో అంత్యాక్షరి, దాస సాహిత్యంలో రసప్రశ్నల స్పర్థ, సంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహించినట్టు వివరించారు. ఇక్కడ శిక్షణ పొందిన సభ్యులు తమ తమ ప్రాంతాలకు వెళ్లి భక్తజనావళికి సనాతన ధార్మిక అంశాలపై శిక్షణ ఇస్తారని తెలియజేశారు. అంతకుముందు భజనమండళ్ల భక్తులు టిటిడి మూడో సత్రం ప్రాంగణం నుండి అలిపిరి శ్రీవారి పాదాల మండపం వద్దకు చేరుకున్నారు. అనంతరం పాదాలమండపం వద్ద సంప్రదాయబద్ధంగా మెట్లపూజ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 3500 మందికిపైగా భక్తులు భజనలు చేసుకుంటూ తిరుమలగిరులను అధిరోహించారు.



# హార్టీకల్చర్ క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమంతో రైతులకు ప్రయోజనం :కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ నరేంద్రసింగ్ తోమర్ ఏ పథకానికైనా రైతుప్రయోజనాలే ముఖ్యం : శ్రీ నరేంద్రసింగ్ తోమర్




న్యూఢిల్లీ, డిసెంబర్ 1: కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ హార్టీకల్చర్ క్లస్టర్ డవలప్‌మెంట్ ప్రోగ్రాం (సిడిపి)ను రూపొందించింది. ఈ కార్యక్రమం సరిగా అమలు జరిగేలా చూసేందుకు కేంద్ర వ్యవసాయం ,రైతు సంక్షేమ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి కైలాశ్ చౌదరి వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రధాన లక్ష్యం వ్యవసాయ రంగాన్ని ప్రమోట్ చేయడం, రైతుల రాబడిని పెంచడమేనని అన్నారు. రైతులకు వారు పండిరచిన పంటకు సహేతుక ధర వచ్చేట్టు చేయడం, తమ లక్ష్యమని అన్నారు. అందువల్ల ప్రభుత్వం తీసుకువచ్చే ఏ కార్యక్రమం, పథకం పరమోన్నత లక్ష్యం రైతుల ప్రయోజనాలను కాపాడడమేనని ఆయన అన్నారు.

క్లస్టర్ డవలప్‌మెంట్ ప్రోగ్రాం అమలు ద్వారా దేశంలో హార్టీకల్చర్ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు ప్రయోజనం పొందేట్టు చూడనున్నామన్నారు. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, పశ్చిమబెంగాల్, మణిపూర్, మిజోరం, జార్ఖండ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాలను ఎంపికచేసిన 55 క్లస్టర్ల జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఆయా పంటల ఆధారంగా వీటిపై దృష్టిపెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం అమలు కోసం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చి (ఐసిఎఆర్) , దాని అనుబంధ సంస్థల వద్ద అందుబాటులో ఉన్న భూమిని వినియోగించుకోవడం జరుగుతుందని అన్నారు. పంటల వైవిధ్యీకరణ గురించి కూడా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఉత్పత్తి అయిన సరకుకు మార్కెట్ కల్పించడం, సామర్థ్యాల నిర్మాణం వంటి వాటిని ఈ కార్యక్రమంతో అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు.

వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ చౌదరి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం కింద మౌలిక సదుపాయాల జియోటాగింగ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనివల్ల చిన్నరైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. పంట పొలాలలో చేపట్టే వివిధ కార్యకలాపాల ట్రాకింగ్, పర్యవేక్షణకు ఇది ఉపయోగపడుతుందన్నారు. క్లస్టర్ డవలప్‌మెంట్ ప్రోగ్రాం దేశంలోని మొత్తం హార్టీకల్చర్ రంగం పరిస్థితులను పరివర్తనచెందించే శక్తి కలిగి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. మల్టీమోడల్‌ట్రాన్స్‌పోర్ట్ ను ఉపయోగించి చిట్టచివరి ప్రాంతానికి కూడా సేవలు అందేట్టు చూడడానికి, నకాలంలో నమర్ధవంతంగా హార్టీకల్చర్ ఉత్పత్తుల తరలింపు, రవాణాకు ఇది అవకాశం కల్పిస్తుందని అన్నారు.

సిడిపి, ఆయా క్లస్టర్‌లకు ప్రత్యేకమైననే బ్రాండ్‌లను రూపొందిస్తుందని, ఇది ఆర్థికరంగానికి చేయూతనివ్వడమే కాక, వీటిని జాతీయ అంతర్జాతీయ వాల్యూచెయిన్‌తో అనుసంధానం చేస్తుందని అన్నారు. దీనిద్వారా రైతులకు పెద్ద మొత్తంలో రాబడి వస్తుందన్నారు. సిడిపి 10 లక్షల మంది రైతులకు, సంబంధిత స్టేక్ హోల్డర్లకు ప్రయోజనం కలిగించనుంది. సిడిపి లక్షిత పంటలకు 20 శాతం వరకు ఎగుమతులు మెరుగుపరిచే లక్ష్యంతో ఉంది. ఇది క్లస్టర్ ప్రత్యేక బ్రాండ్‌లను రూపొందించడంతోపాటు, క్లస్టర్ పంటలను పోటీకి నిలబెట్టనుంది. సిడిపి ద్వారా పెద్దఎత్తున హార్టీకల్చర్ రంగంలో పెట్టుబడులు తరలి రానున్నాయి.

ఈ సమావేశం సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ నరేంద్రసింగ్ తోమర్ క్లస్టర్ వారీగా 12బ్రోచర్లను విడుదల చేశారు. ఇందులో వివిధ ప్రభుత్వ పథకాల కింద ఆయా పంటలకు ఆర్థిక సహాయం పొందేందుకు అవకాశం ఉటి వాటిని పేర్కొన్నారు. ప్రధానంగా దృష్టిపెడుతున్న పంటలు, ఎగుమతులకు అవకాశాలు, విలువజోడిరపు వంటి వాటి గురించిన సమాచారం కూడా ఇందులో పేర్కొన్నారు.

కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ మనోజ్ అహుజ, సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రియరంజన్ , హార్టీకల్చర్ కమిషనర్ శ్రీ ప్రభాత్ కుమార్, వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన పలువురు అధికారులు, నేషనల్ హార్టీకల్చర్ బోర్డ్ (ఎన్‌హెచ్‌బి)కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పోలీస్ కిష్టయ్య త్యాగం మరువలేనిది : ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్




వరంగల్, డిసెంబర్ 1: ఖిలా వరంగల్ పడమర కోట చమన్ లో జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి సభ మాజీ కార్పొరేటర్, ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు బయ్య స్వామి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పడమర కోట చమన్ లోని తెలంగాణ అమరవీరుల స్తూపానికి, పోలీస్ కిష్టయ్య చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ.. కానిస్టేబుల్ క్రిష్టయ్య త్యాగం మరువలేనిది. తెలంగాణ కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన వీరుడు కిష్టయ్య అన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, ఆర్థిక సాయం చేసి అండగా నిలిచింది, తెలంగాణ కోసం త్యాగాలు చేసిన కుటుంబాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదుకున్నారు అని గుర్తు చేశారు. ముదిరాజుల కోసం ప్రభుత్వం సొసైటీలను ఏర్పాటు చేసి సబ్సిడీలు అందజేస్తుందన్నారు. చెరువులో మత్స్యకారుల కోసం చేప పిల్లలను పంపిణీ చేపట్టడం జరుగుతుందని, 67 ఏండ్లలో సమైక్యపాలకులు కుల వృత్తులను ధ్వంసం చేశారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట సాధనతో అద్భుతంగా అభివృద్ధి ఫలాలు అందుతున్నయన్నారు. రాజకీయాలు ముఖ్యం కాదు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే మా ఎజెండా.. అద్భుతమైన సూపర్ మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తున్నాం అన్నారు. కుల మతాలను రెచ్చగొడుతూ కొన్ని పార్టీలు రాజకీయాలు చేస్తున్నయ్ వారి కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఖిలా వరంగల్ టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం.. మీకు దగ్గరలోనే జిల్లా కేంద్రం ఏర్పాటవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో 37,38 డివిజన్ల కార్పొరేటర్లు బోగి సువర్ణ-సురేష్, బైరబోయిన ఉమా-దామోదర్ యాదవ్, కార్పొరేటర్ చింతాకుల అనిల్, ముదిరాజ్ నాయకులు చింతాకుల సునీల్, సంగరబోయిన చందర్, సంగరబోయిన విజయ్, అభిలాష్, రావుల రాజేష్, బొల్ల సుజాత, సిరబోయిన శ్రీనివాస్, సిరాబోయిన సోమేశ్వర్, మధు, రాజేష్, జనార్దన్, బంగారి నవీన్, ముదిరాజ్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పల్లెలు బాగుంటేనే ప్రపంచం బాగుంటుంది: మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: పల్లెలు బాగుంటేనే ప్రపంచం బాగుంటుంది మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. గ్రామాలలో మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారని చెప్పారు. పల్లెలుఒకప్పుడు తాగునీటి కోసం తండ్లాడేవని, మిషన్ భగీరథతో నేడు ఆ సమస్య పూర్తిగా సమసి పోయిందన్నారు. పల్లెనిద్రలో భాగంగా వనపర్తి జిల్లా నాగసానిపల్లిలో గురువారం ఉదయం ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులను కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సాగునీటి రాకతో గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. ఒకనాడు వలసెల్లిన కుటుంబాలు వెనక్కి వచ్చాయని చెప్పారు. బీడుభూములు సస్యశ్యామలమయ్యాయని, పంట రాశులతో పల్లెలు కళకళలాడుతున్నాయని తెలిపారు. మిషన్ కాకతీయతో చెరువులు, కుంటలు బాగయ్యాయని, పల్లెప్రగతితో గ్రామాలు పరిశుభ్రమయ్యాయని చెప్పారు. పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం నిర్మాణంతో పల్లెలకు కొత్త శోభ వచ్చిందని వెల్లడించారు. ప్రతి గ్రామానికి ట్రాక్టర్, నీళ్ల ట్యాంక్ కేటాయింపుతో చెత్త సేకరణ, చెట్ల పెంపకానికి ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపు ఫలితంగానే ఇవన్నీ సాధ్యమయ్యాయని తెలిపారు. దేశంలోని మరే రాష్ట్రంలో ఇలాంటి పథకాలు అమలుకావడం లేదని స్పష్టం చేశారు.

# జనవరి 2వ తేదీ నుంచి పదిరోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం

తిరుమల డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తిరుమలలో జనవరి 2వ తేదీ నుంచి పదిరోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు టీటీడీ బోర్డు నిర్ణయించింది. ఈ మేరకు నిన్న జరిగిన పాలకమండలి సమావేశంలో సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. వైకుంఠ ద్వార విషయంలో గతంలో అనుసరించిన విధానాన్ని కొనసాగిస్తామని అధికారులు వెల్లడించారు.వైకుంఠ ద్వార దర్శనం సందర్భంగా రోజుకు 25 వేలు చొప్పున 2.50 లక్షల ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు ఆన్‌లైన్ లో రోజుకు 50వేల చొప్పున 5 లక్షల సర్వదర్శనం టైం స్లాట్ టోకెన్లు తిరుపతిలో కౌంటర్ల ద్వారా మంజూరు చేయడానికి బోర్డు నిర్ణయం తీసుకుంది. దర్శన టికెట్ ఉన్నవారిని మాత్రమే ఆలయంలో దర్శనానికి అనుమతించడం జరుగుతుందని, దర్శన టికెట్ లేనివారు తిరుమలకు రావచ్చుగానీ దర్శనానికి అనుమతించబోమని స్పష్టం చేశారు.తిరుమల శ్రీవారి ఆలయ ఆనంద నిలయం బంగారు తాపడం పనుల కోసం ఫిబ్రవరి 23 నుంచి బాలాలయ నిర్మాణం ప్రారంభించి 6 నెలల్లో తాపడం పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని చైర్మన్ సుబ్బారెడ్డి వెల్లడించారు. అలిపిరి వద్ద స్పిరిచువల్ సిటీ నిర్మాణ పనులకు డిజైన్లు ఖరారు చేశామని త్వరలో మొదటి దశ టెండర్లను పిలుస్తామని అన్నారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి.. మేయర్ యాదగిరి సునీల్ రావు



కరీంనగర్, డిసెంబర్ 1: తెలంగాణ కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారని వారి త్యాగాలు మరువలేనివని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా నగరంలోని అమర వీరుల స్తూపం వద్ద నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కొన్న అనిల్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు పెసలు కుమార్ స్వామి, కరీంనగర్ నియోజకవర్గం ఇన్ చార్జి పండుగ నాగరాజు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



వరంగల్, డిసెంబర్ 1: వరంగల్ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అసత్య ప్రచారాలు మానుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఇటీవల నర్సంపేటలో జరిగిన పాదయాత్ర ఘటనపై నేడు వైఎస్ షర్మిల తెలంగాణ గవర్నర్ తమిళసైతో భేటీ అయిన సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది పాత్రికేయులతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం నర్సంపేటలో జరిగిన ఘటనలో వైఎస్ షర్మిలకి గాయం అయిందని టీవీలో చూపారు, తీరా నిన్న టీవీలో చూస్తే ఆ గాయం మాయమై పోయిందన్నారు. వారు ఏ డాక్టర్ దగ్గర ట్రీట్మెంట్ తీసుకున్నారో తెలంగాణ పజలకు తెలియచేయాలన్నారు. ఈ రోజు వైఎస్ షర్మిల తెలంగాణ గవర్నర్ ని కలవడం జరిగిందని, నేను గవర్నర్ కి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా అని గాయం ఎంమైందో ఒక్కసారి షర్మిలనే అడగండి అన్నారు. తెలంగాణని ఒక ఆఫ్గనిస్తాన్ తో వారు పోల్చారని.. అంటే ఒక గవర్నర్ గా మీరు తెలంగాణకి ఉన్నారా? లేక ఆఫ్గనిస్తాన్ కా? అని ప్రశ్నించారు. ఈ మాటపై మీరు తెలంగాణ గవర్నర్ గా కచ్చితంగా స్పందించాలన్నారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రిని ఒక తాలిబాన్ గా పోల్చడాన్ని ఒక రాష్ట్ర గవర్నర్ గా మీరు సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోవాలని షర్మిలని కోరమైందన్నారు.

## ఈతకెళ్లి.. ఇద్దరు ఆర్మీ ఉద్యోగుల గల్లంతు..

అమరావతి: డిసెంబర్ 1: ఈతకెళ్లి ఇద్దరు ఆర్మీ ఉద్యోగులు గల్లంతైన ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని బెస్తవారిపేట మండలం పూసలపాడు గ్రామంలోని చెక్‌డ్యామ్‌లో ఈతకు వెళ్లిన ఇద్దరు ఆర్మీ ఉద్యోగులు నీటమునిగి గల్లంతయ్యారు. దీంతో రెండు ఆర్మీ కుటుంబాల్లో విషాదం చోటు చేసుకుంది. పూసలపాడు గ్రామానికి చెందిన కర్నాటి రామచంద్రారెడ్డి మృతదేహం లభ్యం కాగా మరో వ్యక్తి శివకోటిరెడ్డి కోసం చెక్డ్యాంలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.




శ్రీ బండికల్లు వెంకటేశ్వర్లు ఫౌండేషన్

శ్రీ బండికల్లు వెంకటేశ్వర్లు ఫౌండేషన్ నిర్వహించిన
6వ జాతీయ స్థాయి వచన కవితల పోటీ విజేతలకు
బహుమతి ప్రదానోత్సవము & వివిధ రంగాల ప్రముఖులకు
జీవన సాఫల్య మరియు కీర్తి పురస్కారాల ప్రధానము
వేదిక: శ్రీ శృంగేరి శంకర మఠం,మోతీనగర్,ఎర్రగడ్డ,హైదరాబాద్.
తేది&సమయం: 3-12-2022, శనివారం ఉదయం 10.00 గం.లకు
ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు

సభా కార్యక్రమము

ముఖ్య అతిథి : డా.కె.వి. రమణాచారి గారు, ఐ.ఎ.ఎస్ (రి) తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు
సభాధ్యక్షులు : డా.జుర్రు చెన్నయ్య గారు, తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి
తొలి పలుకులు : శ్రీ బండికల్లు జమదగ్ని మార్కండేయులు గారు వ్యవస్థాపక అధ్యక్షులు
విశిష్ట అతిథి : శ్రీ నిట్టల కిరణ్మయి గారు, ఆధ్యాత్మిక ప్రవచన కర్త
ఆత్మీయ అతిథులు : డా. బూరగడ్డ శ్రీనాథ్ గారు,MBBS,MD (Asian Institute of Fetal Medicine & Reproductive Genetics)
ప్రత్యేక అతిథి : శ్రీ గుదిబండి వెంకట రెడ్డి గారు, అధ్యక్షులు, జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్
సభా సమన్వయం : శ్రీ పెద్దూరి వెంకటదాస్ గారు, వ్యాఖ్యాన కళా ప్రవీణ
వందన సమర్పణ : శ్రీ బండికల్లు శ్యామ్ ప్రసాద్ గారు, వ్యవస్థాపక కార్యదర్శి

వ్యవస్థాపక అధ్యక్షులు జమదగ్ని మార్కండేయులు
ప్రధాన కార్యదర్శి శ్యామ్ ప్రసాద్

జీవన సాఫల్య పురస్కారం
శ్రీ రమణ వెలమకన్ని ప్రముఖ రచయిత, సీనియర్ సమీక్షకులు

కవితల పోటీ విజేతలు
ప్రథమ బహుమతి : శ్రీ పొత్తూరి సీతారామరాజు , కాకినాడ
ద్వితీయ బహుమతి : శ్రీ చిత్తలూరి సత్యనారాయణ, హైదరాబాద్
తృతీయ బహుమతి : శ్రీ దేశరాజు రవికుమార్, హైదరాబాద్

ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు
శ్రీ పరిమి వెంకట సత్యమూర్తి, హైదరాబాద్
శ్రీ అవ్వారు శ్రీధర్ బాబు, నెల్లూరు
శ్రీ ఎన్.కె. నాగేశ్వరరావు, పెనుగొండ

స్ఫూర్తి పురస్కార గ్రహీతలు
డా. దివి పద్మావతి గారు,MD, D.G.O ( పద్మప్రియ హాస్పిటల్స్, మోతీనగర్)
శ్రీమతి డేగల అనితాసూరి గారు, ప్రముఖ రచయిత్రి
శ్రీ మృత్యుంజయ్ గారు, కార్టూనిస్ట్, నమస్తే తెలంగాణ
శ్రీ వాణిశ్రీ గారు,సీనియర్ కథా రచయిత
శ్రీ సదాశివయాదవ్ గారు,గోకుల్ థియేటర్ ఓనర్
డా.ఆకుల రమణ మూర్తి గారు, (C.E.O) Amstrong Chemical Pvt.Ltd
శ్రీ ఆలపాటి లక్ష్మీ నారాయణ గారు, ప్రముఖ బిజెపి నాయకులు
డా.కె. వెంకట శ్రీధర్ గారు, Founder President,Brows
శ్రీM.S బాలకృష్ణ గారు, Retired Director Planning Dept, Secreteriat
శ్రీ చింతపల్లి శోభారెడ్డి గారు, Founder SNEHITAM Trust

మరికొందరు సాహితీ ప్రముఖులకు ఆత్మీయ సత్కారం !

# జాతీయ షూటింగ్‌లో.. మేఘన సాధులకు మూడు పతకాలు



హైదరాబాద్, డిసెంబర్ 1: జాతీయ షూటింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో తెలంగాణ క్రీడాకారిణిలు అత్యంత ప్రతిభ కనబరచడంతో పతకాలు సాధించారు. మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో జరిగిన 65వ జాతీయ షూటింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో తెలంగాణకు చెందిన మేఘనా సాదుల బ్రాంజ్ మెడల్ సాధించింది. 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ సివిలియన్ క్యాటగిరి ఇండివిడ్యువల్ విభాగంలో మేఘన బ్రాంజ్ మెడల్ పొందింది. 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ జూనియర్ మహిళ టీం విభాగంలో తెలంగాణ క్రీడాకారిణిలు మేఘనా సాధుల, ఇషా సింగ్, మాలబికా బార్వ సిల్వర్ మెడల్ సాధించారు. పథకాలు పొందిన క్రీడాకారులకు మధ్యప్రదేశ్ క్రీడా శాఖ మంత్రి విజయరాజే సిందియా పతకాలు అందజేసి అభినందించారు. జాతీయ షూటింగ్ పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి ఎక్కువ పతకాలు సాధించడం పట్ల తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. మేఘన తండ్రి సారంగపాణి రామగుండం కమిషనరేట్ లోని పెద్దపల్లి ఏసిపిగా విధులు నిర్వహిస్తున్నారు.

# రైతుల కోసం కల్లాలు కట్టడం తప్పా..? కేంద్రంపై మండిపడ్డ మంత్రి ఎర్రబెల్లి




నల్లగొండ : కల్లాలు కట్టారని రూ. 150కోట్లు ఖర్చు చేశారని తెలంగాణకు రావాల్సిన రూ. 703కోట్ల ఉపాధి హామీ నిధులను కేంద్రం నిలిపివేసిందని, రైతుల కోసం కల్లాలు కట్టడం తప్పా ? మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, రోడ్లు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. గతంలో జరిగిన పనులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన పనులపై సమీక్షించి.. సీఎంకు నివేదిక ఇవ్వనున్నారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ మిషన్ భగీరథలో నల్లగొండ జిల్లాకు భారీగా నిధులు కేటాయించి.. ఫ్లోరైడ్ సమస్య లేకుండా చేశామని, ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించిందని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ట్రాక్టర్‌పై ఒక్కో గ్రామంలో 20 నుంచి 25లక్షల వరకు సర్పంచులు సంపాదిస్తున్నారని, ట్రాక్టర్లతో గ్రామ పంచాయతీ ఆదాయం పెరిగిందన్నారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితోనే ఇది సాధ్యమైందన్నారు.

కొన్నిచోట్ల సర్పంచులు ఆదాయాన్ని మళ్లించి కిస్తీలకు డబ్బులు రావడం లేదని అంటున్నారని.. కొంత మంది కావాలని కిస్తీలు కట్టలేకపోతున్నామని బదనాం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాన్ని ఖండిస్తూ.. వాస్తవ ఆదాయాన్ని బయటపెట్టాలన్నారు. పలు పంచాయతీల్లో పొడి చెత్త, తడిచెత్తను వేర్వేరు చేసి ఎరువు తయారీ చేయడం ద్వారా లక్షల్లో ఆదాయం సమకూరుతుందన్నారు. సర్పంచ్ ఎవరైనా ఫిర్యాదు చేస్తే.. నివేదిక మొత్తం తెప్పించి ఆదాయం ఎంత వస్తుందో చూపించాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కేంద్రం ఇచ్చే నిధులకు సమానంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సైతం నిధులు కేటాయిస్తున్నామన్నారు.

గత ఏడు నెలలుగా కేంద్రం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడం లేదని, ఎందుకు నిలిపివేస్తున్నారని మండిపడ్డారు. ఇదేమని అడిగితే వంకలు పెట్టి తప్పించుకుంటుందన్నారు. కేంద్రం ఉపాధిహామీ నిధుల విడుదల ఆపి వేసిందని, పంచాయతీరాజ్ రోడ్లకు పాత రేట్ల మీద పిలిస్తే కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. అందుకే ఇప్పుడు రేట్లు పెంచామన్నారు. పంచాయతీరాజ్ రోడ్లకు పీఎంజీఎస్‌వై కింద రూ. 295.65కోట్లు నల్లగొండకు కేటాయించినట్లు చెప్పారు. ఇప్పటికే మంజూరైన పనులు మార్చిలోపు పూర్తి చేయాలన్నారు.

నల్గొండ జిల్లాకు రాష్ట్రంలో అత్యధికంగా రూ. 1200 కోట్లు మంజూరయ్యాయన్నారు.

మిషన్ భగీరథ కింద కూడా రాష్ట్రంలో ఈ జిల్లాలోనే అత్యధికంగా రూ. 6వేల కోట్ల వరకు ఖర్చు చేసినట్లు చెప్పారు. నల్గొండలో 1740 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, వీటిలో పాతవి 1150 ఉండగా.. కొత్తగా 550 ఏర్పాటయ్యాయన్నారు. ప్రతి పంచాయతీకి రోడ్లు వేయాలని సీఎం కేసీఆర్ అన్నారని తెలిపారు. 731 పంచాయతీలకు భవనాలు కావాలని, ఈ మేరకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. నల్లగొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారన్నారు.

**పట్టణాలతో పల్లెలు పోటీ పడుతున్నయ్ : జగదీశ్‌రెడ్డి**

తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పంచాయతీలు ఇతర రాష్ట్రాల్లోని పట్టణాలతో పోటీపడుతున్నాయని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. వలస వెళ్లిన వారంతా పల్లెలకు తిరిగి వస్తున్నారన్నారు. సర్పంచులు నిజాయితీగా పని చేసిన చోట పంచాయతీల ఆదాయం పెరిగిందనిన్నారు. కొంత మంది డ్రామాలు ఆడుతూ ప్రభుత్వం చేసే మంచి పనులకు మసిబూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం కింద మంచి పనులు చేపడుతున్నారని గుర్తించి.. కుట్ర పన్ని ఆ పథకాన్ని ఆపేసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిధిలో రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునీత, జడ్పీ చైర్‌పర్సన్లు బండ నరేందర్ రెడ్డి, దీపికా యుగంధర్, సందీప్ రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, చిరుమర్తి లింగయ్య, రవీంద్ర కుమార్ నాయక్, ఎన్ భాస్కర్ రావు, గాదరి కిశోర్ కుమార్, శానంపుడి సైది రెడ్డి, పైళ్ళ శేఖర్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ శాఖ కమిషనర్ హనుమంత రావు, రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకులు సత్య నారాయణ, ఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీస్ కృష్ణయ్య వర్ధంతి



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 1: : (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కృష్ణయ్య వర్ధంతి వేడుకలు గురువారం తెలంగాణముదిరాజ్ మహాసభ వేములవాడ పట్టణ యూత్ అధ్యక్షుడు లాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ముదిరాజ్ ఉద్యోగుల విభాగం నాయకులు కర్నాల అనిల్ కుమార్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ప్రభుత్వం పోలీస్ కృష్ణయ్య వర్ధంతిని అధికారికంగా నిర్వహించి, ట్యాంక్ బండ్ పై విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ముందుగా పోలీస్ కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోలాల శేఖర్, రేగుల శ్రీధర్, రేగుల నరేష్, చికోటి రమేష్, లాల దిలీప్, చందు, అరుణ్ , సాయి తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తల సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి..ఈదురు ఐలయ్య,టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు .

మహబూబాబాద్, డిసెంబర్ 1 (నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని బొమ్మకల్, పోచంపల్లి గ్రామాలలో ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు బొమ్మకల్ గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన గంగాధర్ అధ్యక్షతన మరియు పోచంపల్లి గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాసాల వెంకన్న అధ్యక్షతన గ్రామ పార్టీ ఇంచార్జి ఎదునూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెరాస పార్టీ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో 150 మంది ఓటర్లకి ముగ్గురిని ఇన్చార్జిలుగా, బూత్ కన్వీనర్, కో-కన్వీనర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. తర్వాత మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా పని చేయాలని అన్నారు.

బొమ్మకల్ గ్రామ సమావేశంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రు నాయక్, తొర్రూర్ మాజీ ఎఎంసి చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహా రెడ్డి, స్థానిక సర్పంచ్ కేతిరెడ్డి దీపిక, మాజీ సర్పంచ్ దంతాలపెల్లి సాయిలు, మండల పార్టీ ప్రచార కార్యదర్శి పసులేటి వెంకటరామయ్య, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రసాని రామూర్తి, ఉపసర్పంచ్ గిరాగాని ఐలయ్య, గంగారపు మధు, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# లక్కమారి కాపు సంఘం నూతన కార్యవర్గం

## -అధ్యక్షునిగా ఉరిడి రాజిరెడ్డి నియామకం



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 1: : (నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలోలక్కమారి కాపు సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా ఊరడి రాజిరెడ్డి (మెడికల్ ). ఉపాధ్యక్షులు గా గోనె తిరుపతి. కార్య వర్గ సభ్యులు గా ఎరుకల మల్లారెడ్డ ఎరుకల మల్లారెడ్డి ,అనుముల మల్లేశం, ఉరాడీ దేవయ్య, పెంతల కిషన్ .కుస రాజిరెడ్డి లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మెడికల్ రాజిరెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనగా నియామకమైన రాజిరెడ్డికి స్థానిక సర్పంచ్ ఊరిడి రాం రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు ఉ రిడి ప్రవీణ్ బోకే అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

# మహీంద్రా విశ్వవిద్యాలయంలో మూడవ రక్తదాన శిభిరం



హైదరాబాద్, డిసెంబర్ 1: పరిశ్రమ-అకాడెమియా సహకారం ద్వారా సైన్స్, టెక్నాలజీ మరియు లిబరల్ ఆర్ట్స్‌లో నాణ్యమైన ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మల్టీడిసిప్లినరీ విద్యా సంస్థలలో ఒకటైన మహీంద్రా విశ్వవిద్యాలయం, 'బి ఎ ఎ' అనే నినాదంతో మూడవ 'బ్లడ్ డొనేషన్ డ్రైవ్'ని నిర్వహించింది. హీరో'. ఎన్‌టిఆర్-ట్రస్ట్ సహకారంతో యూనివర్సిటీ యొక్క 'ఔట్‌రీచ్ క్లబ్' రక్తదాన డ్రైవ్‌ను నిర్వహించింది. అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది రక్తదాన శిభిరంలోదాదాపు 181 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. పాల్గొన్నారు.

# నేడు ఆశిరెడ్డి పల్లిలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 1: : (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం , ఆశీరెడ్డిపల్లి గ్రామంలో కరీంనగర్ ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఈనెల 2 తేదీన శుక్రవారం ప్రతి మ ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని వికాస్ రావు ప్రారంభిస్తున్నారు. గ్రామ సర్పంచ్ సుమ శ్రీహరి రెడ్డి, గ్రామ ప్రజలు మంచి నీటి సమస్య గురించి డాక్టర్ చెన్నామనేని వికాస్ దృష్టి కి తీసుకరావడం జరిగింది. వారి అభ్యర్ధనకు స్పందించి ఉచిత మంచినీటి శు ద్ధ జల కేంద్రాన్ని డొనేట్ చేయడం జరిగిందని ప్రతి మా ఫౌండేషన్ ప్రతినిధులుకౌశిక్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా మంత్రి పువ్వాడ

- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు
- కుటుంబానికి రూ.5 వేల తక్షణ సాయం ప్రకటించిన మంత్రి పువ్వాడ
- ఐదు కుటుంబాలకు మొత్తం రూ.25వేలు పంపిణీ



ఖమ్మం, డిసెంబర్ 1:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం చిమ్మపుడి, కోయచలక గ్రామానికి చెందిన తెరాస కార్యకర్తల మృతి పట్ల రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలియజేశారు. చిమ్మపుడి గ్రామానికి చెందిన మొహమ్మద్ జాని, ఇటీవలే మృతి చెందిన ఫకీర్ సాహెబ్, కోయచలక గ్రామానికి చెందిన గుంటి రామకృష్ణ, దార్ల మరియమ్మ, పెరుమాల్లపల్లి జయమ్మ మృతికి చింతిస్తున్నమని, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. వారి కుటుంబానికి తక్షణ సహాయం క్రింద కుటుంబానికి రూ. 5 వేల రూపాయల నగదును ప్రకటించారు.

ప్రకటించిన ఆయా నగదును మంత్రి పిఏ సిహెచ్. రవి కిరణ్ చేతుల మీదగా ఆయా ఒక్కో కుటుంబానికి రూ. 5వేలు చొప్పున మొత్తం రూ. 25 వేలు మంత్రి పిఏ సిహెచ్. రవి కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుత్తా రవి, నాయకులు దొంతి సత్యనారాయణ, తెరాస మండల అధ్యక్షుడు వీరు నాయక్, సర్పంచ్ మాదంశెట్టి హరి ప్రసాద్, పూర్ణ చందర్, మెల్లచేరువు బిక్షమయ్య తదితరులు ఉన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం : ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్, డిసెంబర్ 1 (నేటినిజం ప్రతినిధి): టీఆర్ఎస్‌లో పనిచేస్తున్న ప్రతికార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం గూడూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, చంద్రుగూడెం కాంగ్రెస్‌కు చెందిన మండల నాయకులతో పాటు మరో వంద మంది దళిత కుటుంబాలు టీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త, పాత తేడా లేకుండా అందర్నీ గుండెల్లో నిలుపుకుని సముచిత స్థానం కలిపిస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్శితులై టీఆర్ఎస్‌లో చేరుతున్నారని వివరించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలం సతీశ్, పోలేపక వెంకట్రాం నర్సయ్య, కత్తి అశోక్, గడ్డం నర్సయ్య తదితరులు టీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలను ఆదుకుంటా ఆద్య గోలి ఫౌండేషన్ చైర్మన్ గోలిమోహన్



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 1: : (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్ మండలం కేంద్రంలో పంచాయతీ సిబ్బంది నల్లాల రమేష్ కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలకు ఒక పాప మరియు 2 నెలల బాబు, పాప ఉన్నారు ఇద్దరి పిల్లలు అమ్మను కోల్పోయి దినస్థితిలో ఉన్నారు ఇలాంటి విషయాన్ని డాక్టర్ గోలి మోహన్ దృష్టికి తీసుకురాగా గురువారం మృతురాలు కుటుంబాన్ని పరామర్శించారు డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ అనాథ పిల్లలను ఆదుకుంటూ రాబోయే రోజుల్లో వారికి సంబంధించిన విద్య వైద్య సహాయాన్ని అందిస్తానని అన్నారు అంతేకాకుండా కథలాపూర్ గ్రామంలో అనేకమంది మహిళలు బీడీలు చేసి అనేక రకాలైన వ్యాధులకు గురవుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి మహిళల కోసం తన వంతుగా ఏదైనా ఒక కంపెనీని తీసుకువచ్చి ఈ ప్రాంతంలోని ప్రజలను ఆదుకుంటానని చెప్పారు అంతేకాకుండా యువత చదువుకొని ఉద్యోగంలో ఉండాలి కానీ గల్ఫ్ దేశాలకు వెళ్లకూడదని సూచించారు రాబోయే రోజుల్లో కథల పూర్ గ్రామం అభివృద్ధిలో పాలుపంచుకుంటానని ఈ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి వైపు నడిపిస్తానని అన్ని వర్గాల ప్రజలకు సహకారాన్ని అందిస్తానని మాట ఇచ్చారు ఆయన వెంట కథలాపూర్ ఎంపీటీసీ గ్రామ ప్రజలు ఉన్నారు.

# అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప..



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 1: : (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని తిప్పాపురంలో కొలువై ఉన్న శ్రీశ్రీ జ్యోతి స్వరూపుడు.. హరి హర పుత్రుడు.. అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప భక్తులునవంబర్ 16 నుండి జనవరి 7 వరకు అయ్యప్ప సన్నిధానంలో సభ్యులచే మాల ధారణ అయ్యప్ప స్వాములకు మండల దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాములకు ఉచిత అల్పాహార వితరణ చేస్తున్నారు. ఇట్టి అల్పాహారంనకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు, వారికి.. వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ఇచ్చి దాతల చల్లంగా చూడాలని మనసారా అయ్యప్ప స్వామిని ప్రార్థించారు. మాల ధారణ అయ్యప్ప స్వామి భక్తులకు సేవలు అందిస్తున్న గురుస్వాములు ముంజ సుధాకర్ గౌడ్, నేరెళ్ల రాజు గౌడ్, చిక్కుడు మల్లేశంముదిరాజ్, గుండం బాలు, సింగిరెడ్డి కర్ణాకర్ రెడ్డి, నేదురు శేఖర్ , సూగూరి సుధాకర్ పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు తో పాటు తదితరులు పాల్గొన్నారు.. స్వామియే శరణమయ్యప్ప

విశాలాక్షి సాహిత్య మాస పత్రిక
శ్రీమతి గన్నవరపు సీతాలక్ష్మి గారి సౌజన్యంతో...
సంక్రాంతి ప్రేమ కథల పోటీ
ప్రేమ ప్రేమను ప్రేమిస్తుంది, ప్రేమ ఒక రాగరంజిత రసానుబంధం
ప్రేమకు ఏ ఒక్కరూ దూరం కాలేరు. ప్రేమ అన్ని వయస్సులలోనూ ,
అన్ని బంధాలలోనూ ఉత్తేజం కలిగించే ఒక ఉత్ప్రేరకం
బహుమతులు
రూ. 10,000/-
మొదటి బహుమతి రూ. 5000/-
ద్వితీయ బహుమతి రూ. 3000/-
తృతీయ బహుమతి రూ. 2000/-
● ఒకరు ఒక కథ మాత్రమే పంపాలి ● డిటిపి లేదా చేతి వ్రాత ఏదైనా పర్వాలేదు
● పోస్ట్ , కొరియర్, రిజిస్టర్ పోస్ట్ ఎలాగైనా పంపవచ్చు ● మెయిల్ , వాట్సప్ లకు పరిశీలన కుదరదు ● న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయం ● హామీ పత్రం విడిగా (సెపరేట్ పేజీలో) రాయాలి ● రచయిత పేరు, ఫోన్ నంబర్ హామీపత్రంలోనే పొందుపరచాలి ● బహుమతి కథలతో పాటు సాధారణ ప్రచురణకు మరికొన్ని ఎంపిక జరుగుతుంది ● ఈ కథలన్నీ విశాలాక్షి మాసపత్రికలో ప్రచురణ జరుగుతుంది.
● కథలు డిటిపిలో 4 పేజీలు, చేతివ్రాతలో 6 పేజీలు మించకూడదు.
● జెరాక్స్ కాపీలు పరిశీలించబడవు
కథలు చేరవలసిన చివరి తేది 15-12-2022
రచనలు పంపవలసిన చిరునామా
VISALAKSHI MASA PATHRIKA
D.No. 27-5-487, Padmavathi Nagar,
Balaji Nagar Ext,Nellore - 524002.
Cell : 9440529785

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.